అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, ఆదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్, చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 194 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 23 శుక్రవారం ఆగస్టు 2024 పేజీలు: 14 వెల: రూ. 6/-



# మాటలు? మంటలు



అధికారంలో ఉన్నామనే భావనలో బీఆర్ఎస్

అధికార పక్షానికి కొరకరాని కొయ్యలా హరీష్‌రావు, కేటీఆర్

దూకుడుగా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్

ఫామ్ హౌస్‌కే పరిమితమైన గులాబీ బాస్

కేసీఆర్ అంతటివాడిని రేవంత్ రెడ్డి ఓడగొట్టారనే విషయం మరిచిన కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ సీఎం రేవంత్‌రెడ్డికి కొరకరాని కొయ్యలా తయారయ్యారు. ముప్పు తిప్పలు పెడుతున్నారు. సబ్జెక్ట్, లెక్కల ఆధారంగా రేవంత్‌రెడ్డిని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డికి కావలసింది కూడా అదే. లేకుంటే ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యల జాబితా కొండంత ఉంది. కేటీఆర్, హరీశ్‌రావుతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు పోరాటాలు చేస్తూ ప్రజల దృష్టిని సమస్యలపై నుంచి మళ్లిస్తున్నారు. ఇక కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాకపోయినా, రేవంత్ రెడ్డి దూకుడు, వ్యూహాలను, వైఫల్యాలను నిశితంగానే గమనిస్తున్నారు.

హైదరాబాద్, ఆగస్టు 22, తెలంగాణ రాజకీయాల్లో మాటలు కోటలు దాటుతున్నాయి. నేతలు నిగ్రహం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ఇంకా తాము ప్రతిపక్షంలోనే ఉన్నామన్నట్లు వ్యవహరిస్తుండగా, అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు తాము ఇంకా అధికారంలో ఉన్నామన్న భావనలోనే అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ఈధోరణి అధికార పార్టీ నేతల్లో మరింత అసహనం పెంచుతోంది. అధికారంలో లేకపోయినా అధికారంలో ఉన్న నేతలను ధూషించడాన్ని సహించలేకపోతున్నారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డే ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలను అటాక్ చేస్తున్నారు. విపక్షంలో ఉన్నపట్టిలాగే దూకుడు ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తన పదునైన మాటలతో చీల్చి చెండాడుతున్నారు. అధికారం చేపట్టినప్పటి నుంచి ఇదే దూకుడు కొనసాగిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ తన ప్రభుత్వాన్ని పడగొట్టి మళ్లీ అధికారంలోకి వస్తామని బెదిరించడంతో ముందుగా బీఆర్ఎస్ పార్టీనే సగం ఖాళీ చేసేసి కేసీఆర్‌కు పెద్ద షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలలో కూడా బీఆర్ఎస్ పార్టీని దెబ్బ కొడితేనే కేసీఆర్‌ని కట్టడి చేయగలమని గ్రహించి దెబ్బ తీసి, ఫామ్‌హౌస్‌లో నుంచి బయటకు రాకుండా

మిగతా 2లో

## పోలీసుల తీరుపై సుప్రీం సీరియస్

ఆర్‌జి కర్ ఆసుపత్రి ఘటనపై

అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం

30 ఏళ్లలో ఇటువంటి దర్యాప్తు చూడలేదు న్యాయమూర్తి

కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో లేడీడాక్టరు పై హత్యాచారం ఘటన పట్ల కోల్‌కతా పోలీసు తీరును సుప్రీంకోర్టు గురువారం తీవ్రంగా తప్పుపట్టింది. ఈ ఘటనపై సిబిఐ ఇంతవరకూ జరిపిన దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంది.

2



## గ్రూప్-2 షెడ్యూల్ విడుదల

డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షలు



గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం పరీక్ష తేదీలను టీజీపీఎస్సీ కొత్తగా విడుదల చేసింది. ఈ పరీక్షలను డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించింది. గురువారం వెబ్‌నోట్ విడుదల చేసింది.

2

## వ్యవసాయ రంగం అభివృద్ధికి ఇక్రిశాట్ సహకారం

అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలు ముమ్మరం చేయండి

ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2

## రుణమాఫీపై మాట తప్పిన సీఎం

యాదాద్రిలో పాపపరిహార పూజ చేసిన హరీష్ రావు



యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు దర్శించుకున్నారు. రైతులకు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి తప్పినందుకు పాపపరిహార పూజలు చేశారు.

2

## డీఎస్సీ 'కీ'పై అభ్యంతరాలు

28 వేలకుపైగా అభ్యంతరాలు పరిశీలించే పనిలో విద్యాశాఖ

నెలాఖరులో ఫైనల్ కీ ! ఆ తరువాత తుది ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 22 త్వరలోనే తెలంగాణ డీఎస్సీ ఫలితాలు విడుదల కానున్నాయి. పరీక్షలు పూర్తి అయిన కొద్దిరోజుల్లోనే ప్రాథమిక కీతో పాటు రెస్పాన్స్ షీట్లు అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. వీటిపై అభ్యంతరాలను స్వీకరించే గడువు కూడా ఆగస్టు 20వ తేదీతో పూర్తి అయింది. అయితే డీఎస్సీ పరీక్షల ప్రాథమిక 'కీ'పై భారీగా అభ్యంతరాలు వచ్చాయి. అభ్యర్థుల నుంచి 28 వేలకుపైగా అభ్యంతరాలు అందాయి. ఆన్ లైన్ ద్వారా స్వీకరించిన ఈ అభ్యంతరాలను పరిశీలించే పనిలో విద్యాశాఖ ఉంది. ఈ ప్రక్రియను అంతా కూడా త్వరితగతిన పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అయితే గతంలో ఎప్పుడూ లేని విధంగా? ఈసారి జరిగిన పరీక్షపై అత్యధిక స్థాయిలో అభ్యంతరాలు వచ్చాయి. ఇందులో కొన్ని ప్రశ్నలకు సంబంధించే ఎక్కువ అభ్యంతరాలు వచ్చినట్లు తెలిసింది. డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన ఫైనల్ 'కీ' లను ఈనెలాఖారులోనే ప్రకటించే అవకాశం ఉంది. ఆ వెంటనే తుది ఫలితాలను కూడా విద్యాశాఖ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. సాధ్యమైనంత త్వరగా కొత్త టీచర్ల సేవలను వాడుకోవాలన్న ఉద్దేశ్యంతో సర్కార్ ఉంది. ఈ విషయంలో ఓ డెడ్ లైన్




కూడా పెట్టుకుని పని చేస్తోంది. ఫైనల్ కీ తర్వాత జనరల్ ర్యాకింగ్ లిస్ట్ అందుబాటులోకి రానుంది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ తర్వాత? నియామక పత్రాలను అందజేయనుంది. నిజానికి డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు కోరినప్పటికీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. గ్రూప్స్ పరీక్షలపై నిర్ణయం తీసుకున్నప్పటికీ? డీఎస్సీ పరీక్షలను యథావిధిగా నిర్వహించింది. నిర్ణయించిన షెడ్యూల్ లోపే పరీక్షలను పూర్తి చేసి? కొత్త టీచర్ల రిక్రూట్ మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని భావించింది. డీఎస్సీ పరీక్షలకు మొత్తం 2,79,957 దరఖాస్తు చేసుకోగా.. వీరిలో 87.61 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అంటే 2,45,263 మంది పరీక్షకు హాజరయ్యారు. దాదాపు 34,694 మంది

మిగతా 2లో

## పంచాయితీలు పట్టణాలుగా అభివృద్ధి

ఔటర్ రింగ్ రోడ్డకిరువైపులా పట్టణ ప్రాంతాలుగా

అభివృద్ధి.. మంత్రి శ్రీధర్ బాబు..!



ఔటర్ రింగ్ రోడ్ ఇరువైపులా మున్సిపాలిటీలకు ఆనుకుని గ్రామ పంచాయతీలన్నిటిని పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## డీఎస్సీకీపై అభ్యంతరాలు

అభ్యర్థులు పరీక్షలు రాయలేదు. అత్యధికంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులకు 92.10 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు.ఈ నోటిఫికేషన్ లో భాగంగా మొత్తం 11,062 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 2,79,966 మంది అభ్యర్థులు అప్లై చేసుకున్నారు. జులై 18 నుంచి పరీక్షలు ప్రారంభమయ్యాయి. పోస్టుల వారీగా చూస్తే?. 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్ 220 స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి. డీఎస్సీ పరీక్షల్లో ఒకరోజు వచ్చిన ప్రశ్నలు మరో రోజు రావడంపై కూడా విద్యాశాఖ దృష్టిపెట్టింది. పలు ప్రశ్నలు పునరావృతం కావటానికి గల కారణాలపై ఆరా తీస్తోంది. అయితే అభ్యర్థులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధింత అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఒక సెషన్‌లో ఒక జిల్లా వారికి మాత్రమే పరీక్ష నిర్వహించామని? ఇది అభ్యర్థుల ర్యాంకులను ప్రభావితం చేయదని చెప్పుకొస్తున్నారు. పుకార్లను నమ్మవద్దని కోరుతున్నారు. డీఎస్సీ రిక్రూట్ మెంట్ ప్రక్రియ అంతా కూడా పారదర్శకంగా జరుగుతుందని చెబుతున్నారు.

## గ్రూప్-2 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఆగస్టు 22 : రాష్ట్రంలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీ కోసం పరీక్ష తేదీలను టీజీపీఎస్సీ కొత్తగా విడుదల చేసింది. ఈ పరీక్షలను డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం వెబ్‌నోట్ విడుదల చేసింది.

ఈ పరీక్షలను ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు.

పేపర్/సబ్జెక్టు.. పరీక్ష తేదీ
పేపర్-1జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీడిసెంబర్ 15, 2024 (ఉదయం)
పేపర్-2హిస్టరీ, పాలిటీ అండ్ సొసైటీడిసెంబర్ 15, 2024 (మధ్యాహ్నం)
పేపర్-3ఎకనామిక్స్ అండ్ డెవలప్‌మెంట్‌డిసెంబర్ 16, 2024 (ఉదయం)
పేపర్-4తెలంగాణ మూవ్‌మెంట్‌అండ్ స్టేట్ ఫార్మేషన్‌డిసెంబర్ 16, 2024 (మధ్యాహ్నం)

## రుణమాఫీపై మాట తప్పిన సిఎం

హైదరాబాద్: యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు దర్శించుకున్నారు. రైతులకు రుణమాఫీ విముక్తి కావాలని పూజలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి తప్పినందుకు హరీష్ రావు పాపపరిహార పూజలు చేశారు. రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ హరీష్ రావు ఆరోపణలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కీడు లేకుండా చేయాలని పూజలు చేశారు. రుణమాఫీపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ హరీష్‌రావు ఆలయాల పర్యటన చేపట్టారు. యాదాద్రి నుంచి ఆయన ఆలయాల పర్యటన ప్రారంభించారు. తెలంగాణలో రైతులందరికీ రుణమాఫీ చేయలేదని రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు అన్నదాతలతో కలిసి ఆందోళన చేపట్టారు.

## ఎంఎల్‌సి కవితకు అస్వస్థత..

### ఢిల్లీ వెళ్లనున్న కెటిఆర్, హరీష్ రావు

హైదరాబాద్: ఢిల్లీ మద్యం స్కామ్‌లో భాగంగా తిహార్ జైల్లో ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మరోసారి అస్వస్థతకు గురికావడంతో ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కవిత వైరల్ ఫీవర్‌తో పాటు గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్టు సమాచారం. ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. గత జులైలో ఆమెకు జ్వరం, గొంతునొప్పి రావడంతో జైలు నుంచి దీనదయాళ్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో మళ్లీ జైలుకు తరలించారు. ఆమె మరోసారి అస్వస్థతకు గురికావడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు గురువారం ఢిల్లీ వెళ్లనున్నట్టు సమాచారం. ఢిల్లీ మద్యం స్కామ్‌లో విచారణను అగస్టు 28కి వాయిదా వేసిన విషయం తెలిసిందే. గతంలో కవితను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో వర్చువల్‌గా విచారించిన విషయం తెలిసిందే.



## మాటల మంటలు

కట్టడి చేశారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో రాజకీయంగా ఎదిగారు. అంతకుముందు రాజకీయాల్లో ఉన్నా తెలంగాణ ఉద్యమమే కేసీఆర్‌కు గుర్తింపు తెచ్చింది. ముఖ్యమంత్రిని చేసింది. ఇక రేవంత్‌రెడ్డి కూడా రాజకీయాల్లో అంత సుఖమైన ప్రయాణం సాగించలేదు. అనేక డక్కీమొక్కీలు తిన్నారు. టీడీపీలో ఓటుకునోటు కేసు.. కాంగ్రెస్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి స్థాయికి వచ్చారు. శ్రీరాముడు వానర సైన్యంతో మహా శక్తిశాలి అయిన రావణుడిని వధించినట్లే, తన మాట అసలు వినని వానర సైన్యం వంటి కాంగ్రెస్ నేతలను వెంటబెట్టుకొని రేవంత్ రెడ్డి, రాజకీయాల్లో అపర చాణక్యుడని పేరు గుర్తింపు ఉన్న కేసీఆర్‌ను ఎన్నికల్లో ఓడించారు. పామ్‌హౌస్‌కు పరిమితం చేశారు.కేసీఆర్ అంతటివాడిని రేవంత్ రెడ్డి ఓడగొట్టారనే విషయం మరిచిన కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ సీఎం రేవంత్‌రెడ్డికి కొరకరాని కొయ్యలా తయారయ్యారు. ముప్పు తిప్పలు పెడుతున్నారు. సబ్జెక్ట్, లెక్కల ఆధారంగా రేవంత్‌రెడ్డిని బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రేవంత్ రెడ్డికి కావలసింది కూడా అదే. లేకుంటే ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యల జాబితా కొండంత ఉంది. కేటీఆర్, హరీశ్‌రావుతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు పోరాటాలు చేస్తూ ప్రజల దృష్టిని సమస్యలపై నుంచి మళ్లిస్తున్నారు. ఇక కేసీఆర్ ఫామ్‌హౌస్ నుంచి బయటకు రాకపోయినా, రేవంత్ రెడ్డి దూకుడు, వ్యూహాలను, వైఫల్యాలను నిశితంగానే గమనిస్తున్నారు. కవిత జైలు నుంచి బయటకు వచ్చేశాక కేసీఆర్ కూడా ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి రేవంత్ రెడ్డి దూకుడుకి చెక్ పెడతారని తెలుస్తోంది. ఆ ప్రయత్నంలోనే కేసీఆర్ బీజేపీ పెద్దలతో తెర వెనుక రాయబారాలు నడుపుతున్నారని రేవంత్‌రెడ్డి స్వయంగా ఆరోపిస్తున్నారు. అంటే కేసీఆర్ వలన ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డి కూడా గ్రహించిన్నట్లు భావించవచ్చు. అందుకే కాంగ్రెస్ మంత్రులు కోరుకుంటున్న స్వేచ్ఛ, గౌరవం, ప్రాధాన్యత ఇస్తూ రేవంత్ రెడ్డి ఎవరూ పక్క చూపులు చూడకుండా జాగ్రత్తపడుతున్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేతులు కలిపినా ఎదుర్కొనేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేస్తున్నారు. అయితే అది అంత ఈజీ కాదంటున్నారు నిపుణులు. అందుకే ఇద్దరూ కలవకూడాదనే తరచూ కుమ్మక్కు ఆరోపణలు చేస్తున్నారు. ఒకవేళ కలిస్తే అప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయం కూడా రేవంత్ రెడ్డి చాలా ముందే పసిగట్టారని చెప్పవచ్చు. అందుకే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే అభినందనలు తెలిపి విభజన సమస్యలపై చర్చలకు ఆహ్వానించారని అనుకోవచ్చు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఉండటం చంద్రబాబు నాయుడుకి ఎంత ముఖ్యమో, అదేవిదంగా ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడుగా ఉండటం రేవంత్‌రెడ్డికి కూడా అంతే అవసరం. అప్పుడే వారు తమ ఉమ్మడి శత్రువులు జగన్, కేసీఆర్‌ను కట్టడి చేయగలుగుతారు. అందుకే రేవంత్ రెడ్డి కాస్త దూకుడుగానే ముందుకు సాగుతున్నారు. ఈ దూకుడు, వ్యూహాలు, అప్రమత్తం మాత్రమే సరిపోదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, సమస్యలు తీర్చడం కూడా చాలా అవసరం.

## కోల్‌కతా పోలీసుల తీరుపై సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో లేడీడాక్టరు పై హత్యాచారం ఘటన పట్ల కోల్‌కతా పోలీసు తీరును సుప్రీంకోర్టు గురువారం తీవ్రంగా తప్పుపట్టింది. ఈ ఘటనపై సిబిఐ ఇంతవరకూ జరిపిన దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును పరిగణనలోకి తీసుకుంది. ఈ అంశాల ప్రాతిపదికన స్థానిక పోలీసుల తీరుపై అనుమానాలు వ్యక్తం చే శారు. 31 ఏండ్ల మహిళ డాక్టరు విధుల్లో ఉన్నప్పుడు అత్యంత దారుణ రీతిలో రేప్, హత్య జరిగింది. ఇది పాశవికం. అయితే ఈ ఉదంతంలో దర్యాప్తు తీరు పేలవంగా ఉందని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌తో కూ డిన త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. 'నా 30 ఏండ్ల అనుభవం లో ఇటువం టి దర్యాప్తు తంతును నేనైతే చూడలేదు. మీ రాష్ట్రం ఈ కేసు విషయంలో అనుసరిస్తున్న వైఖరి ఇంతకు ముందెన్నడూ, ఎక్కడా చూ డని విధంగా ఉంది' అని న్యాయమూర్తులలో ఒక్కరైన జెబి పార్ధీదాలా ఘాటుగా స్పందించారు.లేడీడాక్టర్‌పై హత్యాచారం ఘటన విషయంపై సుప్రీంకోర్టు తనంతతానుగా స్పందించి సుమోటోగా కేసును విచారిస్తోంది. ఈ ఘటనకు సంబంధించి ఆలస్యంగా కేసు నమోదు చేయడం, ముందుగా దీనిని అనుమానాస్పద మృతిగా పేర్కొనడం, అసలు సంఘటన ఏ సమయానికి జరిగిందనే విషయంలో సరైన పొంతన లేకుండా పేర్కొనడం వంటివి తమను కలత చెందేలా చేశాయని జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా సభ్యునిగా ఉన్న ధర్మాసనం మందలించింది. ఈ నెల 9వ తేదీన సాయంత్రం 6.10 గంటలు 7.10 మధ్యలో పోస్టుమార్టం నిర్వహించారు. మరి అప్పటికీ పోలీసులు ఈ ఘటనలో అసహజ మరణం కేసు కూడా దాఖలు చేయలేదు.మరి కేసు దాఖలు కాకముందే పోస్టుమార్టం జరిగిందా? హత్యాచారం ఘటనలో తొలి ఎంట్రీ వెలువరించిన పోలీసు అధికారి ఎవరో ఆ వ్యక్తి తమముందుకు తదుపరి విచారణ తేదీన హాజరుకావల్సి ఉంటుందని ఆదేశించారు. ఎంట్రీ ఎప్పుడు జరిగిందనేది తెలియచేయాలని పేర్కొన్నారు. ఘటన తరువాత పోలీసులు చేపట్టిన పలు చర్యలు అనుమానాస్పదం అవుతున్నాయని ధర్మాసనం పేర్కొంది. పోస్టు మార్టం తరువాతనే నేరం జరిగిన చోటును దిగ్బంధనం చేశారు. ఈ విధంగా ఎందుకు జరిగిందని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అసహజ మరణం అనేది పోలీసులకు ముందే తెలిసినప్పుడు, రాత్రిపూట పోస్టుమార్టం జరిపించారు. కానీ అప్పటివరకూ ఈ ప్రాంతాన్ని ఎందుకు దిగ్బంధించలేదు.

# వ్యవసాయ రంగం అభివృద్ధికి ఇక్రిశాట్ సహకారం

హైదరాబాద్: రాష్ట్రంలో వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలను ముమ్మరం చేయాలని ప్రతిష్టాత్మక ఇక్రిశాట్ సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా పరిశోధనలు సాగాలన్నారు. అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి, కొత్త వంగడాలపై పరిశోధనలు తదితర సమాలోచనల నేపథ్యంలో సంస్థను సందర్శించాల్సిందిగా డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూ గారు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. అందుకు అంగీకరించిన సీఎం త్వరలోనే ఇక్రిశాట్ క్యాంపస్ ను సందర్శిస్తానని తెలిపారు. భేటీలో పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. 1972లో హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడిన ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్) కొత్త వంగడాల పరిశోధనల్లో ప్రపంచానికే మార్గదర్శక సంస్థగా కొనసాగుతోంది. ఇక్రిశాట్ కొలువైన తెలంగాణలోనూ ఆ సంస్థ సేవలను విస్తృతం చేయడం ద్వారా రాష్ట్ర వ్యవసాయ రంగానికి మరింత మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.



# పంచాయితీలన్నిటినీ పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి

హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్ ఇరువైపులా మున్సిపాలిటీలకు ఆనుకుని గ్రామ పంచాయతీలన్నిటిని పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రీజనల్ రింగ్ రోడ్ లోపల ఉన్న ప్రాంతాలను తెలంగాణా కోర్ అర్బన్ రీజియన్‌గా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. సిటీ, శివారు మున్సిపాలిటీల నుంచి రీజనల్ రింగ్ రోడ్ లోపల ఉన్న 23 గ్రామ పంచాయతీల విలీనం, పునర్వ్యవస్థీకరణపై మార్గదర్శకాలు రూపొందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీకి మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన క్యాబినెట్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి క్యాబ్‌నెట్ సబ్ కమిటీ సభ్యులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఒవైసీ, గూడెం మహిపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాశ్ గౌడ్, రాష్ట్ర పట్టణాభి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీలను పునర్వవస్థీకరించడం వల్ల గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పారిశ్రామిక క్లస్టర్లు వస్తాయని, మౌలిక వసతుల పరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డుల మధ్య లింక్ రహదారులు నిర్మిస్తామని చెప్పారు. దీని వల్ల కనెక్టివిటీ పెరిగి గ్రామాల రూపురేఖలు మారిపోతాయని తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** రైతులకు వందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ రైతులను ప్రజలు, ఆ దేవుళ్లను మోసం చేసిందని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవందశాతం రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు కేవలం పావలా వంతుకూడా మాఫీ చేయలేదన్నారు. ఒకవైపు రుణమాఫీ చేయకపోగా రైతుబంధు ఊసే ఎత్తడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.49వేల500 కోట్ల రుణాలు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల రుణమాఫీకి అంచనా వేసిందని, క్యాబినెట్‌లో రూ.31వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు కేటాయించారని అన్నారు. అయితే ఇప్పటి వరకు రూ.17 వేల933కోట్లు విడుదల చేసినట్లు చెప్తున్న ప్రభుత్వం రైతుల ఖాతాల్లో మాత్రం రూ.7వేల500కోట్లు మాత్రమే వేసిందన్నారు. అంతేకాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రూ.31వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పి సాయంత్రం బ్యాంకర్స్ మీటింగ్‌లో మాత్రం రూ.7వేల500కోట్లు అని చెప్పడం విడ్డూరంగాఉందన్నారు.ఇలా పూటకో మాట చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రుణమాఫీని తప్పుతోవ పట్టించాలనే ఆలోచనతో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను అసభ్యపదజాలంలో దూషిస్తున్నారని, బీఆర్ఎస్ నేతలను దూషించడమే సీఎం రేవంత్‌రెడ్డి ఏజెండా అని ఆయన విమర్శించారు. అంతేకాకుండా రుణమాఫీ చేశాం మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాత్రం రుణమాఫీ చేస్తున్నం రైతులు ఆందోళణ చెందవద్దని చెప్తున్నాడని, ఇందులో ఎవరి మాట నమ్మాలని ఆయనప్రశ్నించారు.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసినందుకు క్షమాపణలు చెప్పాలని ఆయన ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, చైర్మన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి,మాధవరం శ్రీనివాస్ రావు,మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు,ముక్కమల్ల బాల్లయ్య, గాజుల ఆంజనేయులు,మాధవరం జనార్దన్ రావు,మునగాల అంజి రెడ్డి,అరేకంటి రాములు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరామ్,గెలమోని శ్రీను,రమావత్ రమేష్,వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.

# ఆంక్షలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలి

**సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి**



**అక్షర విజేత: చిగురుమామిడి:**మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ రైతు రుణమాఫీ అనేది పెద్ద మోసమని కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది నలభై వేల కోట్లు,ఎస్.ఎస్.ఎల్.బీ.సి లో చెప్పింది నలభై తొమ్మిది వేల ఐదు వందల కోట్లు,కేబినెట్ లో చెప్పింది ముప్పైఒక్క వేల కోట్లు,బడ్జెట్ లో చెప్పింది ఇరవై ఆరు వేల కోట్లు,మొన్న ప్రకటించింది పదిహేడు వేల తొమ్మిది వందల కోట్లు,ఇప్పటిదాకా రైతులకు చేరింది కేవలం ఏడు వేల ఐదు వందల కోట్లు మాత్రమే అని మిగతా రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా రుణమాఫీ అందలేదని, ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని చెప్తుంటే.మంత్రులు మనిషికోమాట చెప్తూ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నారని వారన్నారు.మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రైతంగాం పక్షాన భారత రాష్ట్ర సమితి ఉంటుందని పోరాటాలు చేయడం బీఆర్ఎస్ కి కొత్త కాదని, పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద దెబ్బకొట్టడమే అని అన్నారు.అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్య,జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జంగా రమణారెడ్డి,రైతు బందు సమితి మండల మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి,రైతు బందు సమితి మాజీ జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య,మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, సన్నీళ్ల వెంకటేశం, వెంకట నర్సింహా రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సిరాజ్ పాషా, బిళ్ళ వెంకట్ రెడ్డి,సంపత్ రెడ్డి,తిరుపతి రెడ్డి, మల్లేశం,జనార్దన్ రెడ్డి, నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,పెసరి రాజేశం,ముక్కెర సదానందం, సర్వర్ పాషా,సందీప్ రెడ్డి, మహంకాళి కొమురయ్య,రవీందర్,సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న మెగాస్టార్ , ఫ్యామిలీ

**అక్షర విజేత, చిత్తూరు బ్యూరో**మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీవారి మేల్కొలుపు సేవ అయిన సుప్రబాత సేవ లో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపం లో వేదపండితులు వేదా శీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అంద జేశారు. చిరంజీవిని పట్టు వస్త్రాలతో వేదపండితులు సత్కరించారు. చిరంజీవి జన్మదినం సందర్భంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన చిరంజీవిని



చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఆయనతో కలిసి ఫొటోలు దిగేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. చిరంజీవితో కలిసి ఆయన సతీమణి సురేఖ, మనవ రాలు స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరకున్నారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. బుధవారం రాత్రి తిరుమల లోని ఫీనిక్స్ అతిథి గృహం లో బస చేసి గురువారం ఉదయం సుప్రభాత సేవలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు.

# దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాలు...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ మండలంలోని తాటికొల్ గ్రామానికి చెందిన గంఢ్ర శ్రీనివాస్ కుమార్తె గంఢ్ర మౌనిక వివాహ వేడుకలు పాల్గొన్న. నల్లగొండ జిల్లా భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఈ కార్యక్రమం పాల్గొన్నారు. వారి వెంట బొడ్డు గోపాల్ గౌడ్ , గుండాల వెంకట్ యాదవ్, తులసిరామ్, కడారి మల్లేష్ యాదవ్, సైహద్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలని ర్యాలీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు,నాయకులు పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఓకు వినతిపత్రం సమర్పించారు. అర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు.

# కేంద్రమంత్రిని కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు న్యూఢిల్లీలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి శంతను ఠాకూర్ ని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గంలోని బెంగాలీ సోదరులు ఎదుర్కొంటున్న పలుసమస్యల గురించి వారితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ఫార్మా ఘటన బాధాకరం

**అనకాపల్లి**అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్లోని ఫార్మాలో జరిగిన ఘటన బాధాకరమని వైసీపీ నేత బొత్స సత్యానారాయణ అన్నారు. విశాఖ కేజీహెచ్ లో బాధిత కుటుం బ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ తీరు బాధ్యతా రాహిత్యం గా ఉందని విమర్శించారు. అలాగే మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. 24 గంటలు అయినా జిల్లా ప్రజా ప్రతినిధులు కనిపించటం లేదన్నా రు. మృతుల కుటుంబాలను ఓదా ర్చాల్సిన బాధ్యత సీఎంకు లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా చూడా ల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు.

విజేత

## పార్థివ దేహానికిపూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్



అక్షర విజేత నర్సంపేటనర్సంపేట పట్టణం 16 వ వార్డుకు చెందిన ఆగారపు సాయిలు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసి వారి పార్థివ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు 4వ వార్డ్ కౌన్సిలర్ శీలం రాంబాబు వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపిన పట్టణ బిజెపి నాయకులు ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్ ,గూడూరు సందీప్ ,ఉపాధ్యక్షులు కందికొండ శీను, సోషల్ మీడియా నర్సంపేట పట్టణ ఇంచార్జ్ సామల ప్రవీణ్ కుమార్, బిజెపి కార్యదర్శి రాజ్ కుమార్, వరంగల్ జిల్లా యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్, బూత్ అధ్యక్షులు చిలుక కుమార్, తదితరులు పాల్గొన్నారు,

## వివాహ మహోత్సవానికి హాజరైన తక్కల్లపల్లి



అక్షర విజేత ఖానాపురం అశోక్ నగర్ గ్రామానికి చెందిన పిన్నింటి మంగమ్మ, కి శే" సురేందర్ రావు దంపతుల కుమారుడు, శ్రీకర్ రావు, అఖిల వివాహం కరీంనగర్ లొ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నియోజకవర్గం కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావుఇట్టి కార్యక్రమలొ ఎల్లబోయిన ఆంజనేయులు కొట్టెం నరసయ్య గోనెల రమేష్ పొనుగోటి ప్రవీణ్ రావు వేమిశెట్టి రత్నాసాగర్ పిన్నింటి వేణుగోపాలరావు గాదె వేణు తదితరులు పాల్గొన్నారు,

## శాస్త్రక్తంగా సంకటహార చతుర్థి వ్రతం

### -ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు

అక్షర విజేత, చిత్తూరు బ్యూరోచిత్తూరు జిల్లా కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో గురువారం



సంకటహార చతుర్థి వ్రతాన్ని ఆలయ అర్చక వేద పండితులు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆస్థాన మండపంలో సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక అభిషేకాది పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీనులు గావించారు. ప్రతి నెల పౌర్ణమి తర్వాత వచ్చే చతుర్థి రోజున ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దేవస్థాన ఈవో వాణి ఆధ్వర్యంలో ఆలయ అర్చక వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి వద్ద పూజలు నిర్వహించేందుకు కర్ణాటక ,తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి సన్నిధిలో మొక్కుబడులు చెల్లించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

## బందు రోజు కత్తి పోట్లకు గురయిన బాధితుడి ని పరామర్శించిన ఎయిమ్ నాయకులు



అక్షర విజేత: చింతలపూడి. హత్యాయత్న నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసిన ఎయిమ్ నాయకులు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపుమేరకు దేశం మొత్తం బంద్ నిర్వహించాలని ముందుగానే గ్రామాలు, పట్టణాలలో ముందస్తు సమాచారం ఇచ్చినప్పటికీ ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం బంధం చర్ల గ్రామంలో బందు రోజు కూడా హోటల్ నిర్వహిస్తున్న దివాకర్ అనే కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని దళిత (మాల) యువకులు హోటల్ మూసివేయమనగా హోటల్ యజమాని వారిపై కుల దూషణ చేస్తూ ఘర్షణకు దిగి కత్తితో మారుమూడి పవన్ కుమార్ అనే యువకులపై దాడికి దిగి, గాయపరచి హత్యాయత్నం చేయబోయిన ఘటన తో గాయపడి చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్ కుమార్ ను 21 వ తేదీ ఎయిమ్ వ్యవస్థాపక అధ్యక్షులు పివి సునీల్ కుమార్ ఎయిమ్ జిల్లా అధ్యక్షులు వాసే ఆనంద్ మరియు జిల్లా నాయకులుకాకర్ల సత్యం లను బాధితుడిని పరామర్శించవలసినదిగా ఆదేశించడంతో కత్తిపోట్లకు గురి అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్ కుమార్ పరిస్థితిని సమీక్షించి నా అనంతరంఅధ్యక్షుల వారు ఫోన్ ద్వారా బాధితుడిని పరామర్శించడం జరిగింది. వాసే ఆనంద్ మాట్లాడుతూ దళిత (మాల) యువకుడిపై అత్యాయత్నం చేసిన దివాకర్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అదేవిధంగా దళితులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారని వాటిని కొట్టివేసి బాధితులకి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ జిల్లా అధ్యక్షులు వాసే ఆనంద్, జిల్లా సీనియర్ నాయకులు కాకర్ల సత్యనారాయణ, ఎయిమ్ సైనిక్ కో-కన్వీనర్ విల్సన్, ఏలూరు జిల్లా కో కన్వీనర్ గొందిరాజు, బందెల రాజేష్, ముక్తేశ్వరరావు, శానంపూడి కాంతారావు, కొడుదుల రజనీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అక్షయ స్కూల్ కరాటే మాస్టర్ సుంకే రాజు కి, జపాన్ కరాటే బ్లాక్ బెల్ట్, ఫస్ట్ డిప్లమా మెంబర్షిప్




అక్షర విజేత,చొప్పదండి:చొప్పదండి మండలంలోని అర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కరాటే మాస్టర్ అయిన కాట్నపల్లి చెందిన సుంకే రాజు కి, అంతర్జాతీయ స్థాయిలో జపాన్ (అసోసియేషన్) కరాటే బ్లాక్ బెల్ట్, ఫస్ట్ (మొదటి) డిప్లమా సర్టిఫికెట్ తో, పాటు జపాన్ దేశంలో మెంబర్షిప్ సాధించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు తెలిపారు. గురువారం అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో, ఏర్పాటుచేసిన అభినందన సభలో, పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుకరాజు మాట్లాడుతూ, కరాటే మాస్టర్ సుంకే రాజు గత 25 సంవత్సరాల నుండి వృత్తే దైవంగా భావించి, ఎంతోమంది విద్యార్థులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చి వృత్తి నైపుణ్యాన్ని చాటుకున్నారని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న మహిళలపై అత్యాచారాలు, అరాచకాలు నిర్మూలనకై కరాటే శిక్షణతో విద్యార్థిని, విద్యార్థులకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ఈనెల 16న చత్తీస్ గడ్ రాష్ట్రంలోని రాయపూర్ లో, ఇండియా చీఫ్ చిహాన్, ఆనంద రత్నం, సౌత్ ఇండియా చీఫ్ చేన్ చాయ్, రాపోల్ సుదర్శన్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ సిహాన్ టాకియా చేతుల మీదుగా, మా పాఠశాలకు చెందిన కరాటే మాస్టర్ సుంకే రాజు సర్టిఫికెట్ అందుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ సుంకే రాజును పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి లు ఘనంగా సన్మానించారు. అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చెందిన, ముగ్గురు విద్యార్థులు 2025 జనవరిలో జరిగే, హైదరాబాదులోని గచ్చిబౌలిలో శిక్షణ తరగతులకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన, కరాటే మాస్టర్ సుంక రాజును పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనుక రాజు, ప్రిన్సిపల్ శ్రీమతి లు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా

#### అబద్ధాలకు హద్దు లేకుండా పోయింది కాంగ్రెస్ ప్రభుత్వంలో

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ 2లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని. బి ఆర్ ఎస్ అధిష్ఠానం పిలుపుతో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.ధర్నా అనంతరం తాసిల్దార్ కు.మెమొరాండం అందజేసారు.ఈ సందర్భంగా మెచ్చానాగేశ్వరరావు. మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అబద్ధాలకు హద్దు లేకుండా పోయిందనీ.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40వేల కోట్లు,కేబినెట్ లో చెప్పింది 31వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900కోట్లు,వాస్తవానికి చేసింది మాత్రం 7500కొట్లని, బిఆర్ఎస్ పాలనలో రైతు రుణమాఫీ మరియు రైతు బంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని,కాంగ్రెస్ పూర్తి చేశామని చెప్తున్న రుణమాఫీ పూర్తిగా అబద్ధమని, ఏక కాలంలో రుణమాఫీ అని మొత్తం 3 విడతల్లో మమా అనిపించారని.సాకులు చెప్తూ రైతులను తిప్పలు పెడుతున్నారని,బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరగలేక రైతులు మొరపెట్టుకుంటున్నారని,రైతు బంధు ఎగగొట్టి రుణమాఫీ పేరిట చేసిన డ్రామా ఫెయిల్ అయిందని,ఆఖరికి దేవుళ్లపై ఒట్టు వేసి మరి ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చి మాట తప్పినారని.మరి ముఖ్యంగా సమ్మక్క సారక్క తల్లి సాక్షిగా మాట ఇచ్చి రేవంత్ రెడ్డి మాట తప్పాడని.రానున్న రోజుల్లో దాని ఫలితం చూస్తాడని.రుణమాఫీ అయిందని రేవంత్ రెడ్డి అంటుంటే ఆయన



క్యాబినెట్ లో ఉండే మంత్రులు ప్రక్రియ పూర్తి కాలేదని అనడం చూస్తే పరిపాలన చేయడం విరికి చేతకావట్లదని స్పష్టంగా అర్థం అవుతుందని.ఏది ఏమైనా ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ 2.లక్షల రూపాయల రుణమాఫీ చేసే దాకా ఈ పోరాటం ఆపమని..కాంగ్రెస్ మేడలు వంచి రుణమాఫీ చెపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జుజ్జురి వెంకన్న బాబు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మోహన్ రెడ్డి, నారం రాజశేఖర్.కళాపాల దుర్గయ్య,ప్రసాద్,శ్రీరామ్ మూర్తి,గుడవర్తి వెంకటేశ్వరరావు, చిప్పనపల్లి బాజరయ్య,కాలపాల సురేష్,నక్క రాంబాబు,ధర్మ రావు,మోటూరి మోహన్,తలం సూరి,అశ్విన్, జోగారావు,పోడియం వెంకటేశ్వరరావు,తగరం హరి,తదితరులు ఉన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి

**రేవంత్ రెడ్డిఅన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టినవ్**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కళ్ళకు గంతలు కట్టుకున్నారా**

**తెలంగాణ చౌరస్తా వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి**



**అక్షర విజేత,చొప్పదండి:** రైతులకు కొర్రీలు పెడుతూ రైతులందరికీ రుణమాఫీ చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్, ఏనుగు రవీందర్ లు మాట్లాడుతూ రూ.2లక్షల లోపు రుణాలు మాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్టేసి చెప్పిన రేవంత్ రెడ్డి ఇలా మోసం చేయడం తగదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయలేదని అగ్రహం వ్యక్తం చేశారు. మూడు విడు తల్లోనూ రైతులు తమకు రుణమాఫీ కాలేదని ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ తప్పించు కోవాలని చూస్తే ఊరుకోబోమని, అర్హులందరికీ రుణమాఫీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు.రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని రవ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రాథమిక సహకార సంఘాలతో పాటు అనేక బ్యాంకులలో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదని రుణమాఫీ అమలు చేశామని చెప్పుకోవడం ఒక భోగసని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు కళ్లకు గంతలు కట్టుకున్నారా అంటూ ఆరోపించారు.నలభై శాతం పూర్తి చేయలేదని అంకెల గారడి తో మోసం చేస్తూ రైతులు ఎక్కడికి వెళ్లాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని తెలిపారు. రైతుల పక్షాన బీఆర్ ఎస్ పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేసే సమయంలో సీఐ ప్రకాష్ గౌడ్, ఎస్ఐ అనూష, పోలీస్ సిబ్బందితో వచ్చి ఆపేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులకు, పోలీసులకు వాగ్వివాదం జరిగింది. సుంకె రవిశంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి సుంకె రవిశంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాలభిషేకం చేశారు.

కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మినుపల తిరుపతిరావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, కౌన్సిలర్ కొత్తూరు మహేష్ నాయకులు నలుమాచు రామకృష్ణ, మాచర్ల వినయ్, వెల్మ నాగిరెడ్డి, ఏనుగు స్వామి రెడ్డి,మామిడి రాజేశం, గన్ను శ్రీనివాస్ రెడ్డి, సీపెల్లి గంగయ్య, గాండ్ల లక్ష్మణ్, రాజశేఖర్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, రావణ్, మహేష్, శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ఉసురు పోసుకుంటే.... కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవు.

**మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులకు శఠగోపం పెట్టిన రేవంత్ సర్కారు**

**రైతులకు రైతుభరోసా ఇస్తామని మోసం చేశారు**

**స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి తెల్లరేషన్ కార్డు ఎలా ఉంది..లక్షన్నర రుణమాఫీ ఎలా అయింది**

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రోజు కంట్రోల్ బియ్యం తింటున్నారు కాబట్టే తెల్లరేషన్ కార్డు ఉందా**

**సామాన్య రైతులకు ఎందుకు రుణమాఫీ జరగడం లేదు**

**ఎద్దు ఏడిస్తే ఎవుసం నిలువదు..**

**.రైతు కన్నీరు పెడితే రాజ్యం నిలువదు**




**అక్షర విజేత,మానకొండూరు:** రైతుల ఉసురు పోసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవని..ఎద్దు ఏడిస్తే ఎవుసం నిలువదు...రైతు కన్నీరు పెడితే రాజ్యం నిలువదని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూరు నియోజకవర్గ కేంద్రంలో మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో డిసెంబరు 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుందని అన్నారు. తెలంగాణ లో 40శాతం మందికి కూడా రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. ఆనాడు కాంగ్రెస్ పాలనలో సాగు నీళ్లు లేక పొలాలన్ని బీళ్లు ఉండేవని వర్షం పడితేనే పత్తి పంట సాగయ్యేదని..2014లోకేసీఆర్ సీఎం అయ్యాక కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల ఎకరాలకు సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రైతుబంధు ద్వారా ఎకరాకు 10వేల సాయం అందించి రైతులను ఆదుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని రైతురుణమాఫీ చేస్తామని పూర్తి స్థాయిలో చేయలేదని, రైతుభరోసా ద్వారా 7500లు ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు తెల్లరేషన్ కార్డు ఎలా ఉందని, ఎమ్మెల్యే కు మానకొండూరు మండలం దేవంపల్లి సొసైటీలో 1.50 లక్షల రుణమాఫీ అయిందని..కానీ సామాన్య రైతులకు మాత్రం రుణమాఫీ కావడం లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ఇప్పటి వరకు 9 లక్షల రైతుబంధు డబ్బులు రావడం జరిగిందని అన్నారు. అత్యంత నిరుపేద అయిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రోజు కంట్రోల్ బియ్యం తినుకుంటూ బ్రతుకున్నారు కాబట్టి తెల్లరేషన్ కార్డు ఉందని..అందుకే ఎమ్మెల్యే కు లక్షన్నర రుణమాఫీ అయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2లక్షల రుణమాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

**అక్షర విజేత : తొర్రూరు,మహబూబాబాద్,ప్రతినిధి** గురువారం ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని



పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ లోని సమాచార పౌరసంబంధాల శాఖ, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్కేర నాగేంద్ర చారి ప్రధాన కార్యదర్శి గంగుల శ్రీనివాస్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జానపద కళలు ప్రజల చేత ఆధరించబడినంతవరకు సజీవంగా శాశ్వాతంగా ప్రజల హృదయంలో నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం కృష్ణమూర్తి, కొత్త అంతయ్య, బండారు సత్యనారాయణ, చిలువేరు అబ్బాసాయిలు, పాతూరి వెంకట్ రెడ్డి, బండపల్లి వెంకన్న, ఇమ్మడి నాగయ్యశేషు, గడ్డం వెంకన్న, బద్దుల పాపయ్య, భూర్గుల పాపయ్య,నామాల స్వామి, వడ్డీ సురేష్ పాల్గొన్నారు.

## వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఏసీబీ అధికారుల దాడులు



**అక్షర విజేత వేములవాడ** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈ రోజున ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సిఐలు తిరుపతి, కృష కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు దాడులునిర్వహిస్తున్నారు.ఆలయంలోని లడ్డు తయారీ, అమ్మకం గోదాం అన్నదాన సత్రం,ధర్మశాలలు,ఆడిట్ తదితరవిభాగాల్లో అధికారులుదాడులు నిర్వహిస్తున్నారు. ఆలయంలోని పలు రికార్డులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. ఆలయంలోని వివిధ విభాగాల్లో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు రికార్డులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు తనిఖీ రాత్రి వరకు కొనసాగనుంది.

## రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి

**అరకు లోయ**అరకులోయ మండలం చిన్నలబుడు పంచాయితీ తురోయిగూడ గ్రామం నాంది ఫౌండేషన్ మలుపు వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు యువకులు అక్కడికక్కడ మృతి చెందారు. ఘటనలో మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. మృతులు పెద్దలబుడు గ్రామానికి చెందిన జన్ని మనోజ్ (17), చొంపి గ్రామానికి చెందిన. పద్మనాయుడు సురేంద్ర నాయుడు (22). అరకు వ్యాలీ వెళ్తుండగా తురైగూడ గ్రామ సమీపంలో అతివేగంతో వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనము ఢీ కొట్టుకుని సంఘటన చేసుకుంది. ఈ సంఘటనలో మరో ఇద్దరు యువకుల పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను అరకులోయ ఆసుపత్రికి తరలించారు.

# శివార్ వెంకటాపూర్ గ్రామంలో చండీ హెూమం

**దుర్గా మాతకు బొడ్రాయి కి జలాభిషేకం**

**అక్షర విజేత గజ్వేల్:**మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో శ్రీ దుర్గా మాత, బొడ్రాయి ప్రతిష్ట



సందర్భంగా గ్రామంలో బుధవారం రోజున బోనాల పండుగ నిర్వహించగా గురువారం రోజున చండీ యాగం ను నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో చండీ హెూమం ను వేద పండితుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ చండీ హెూమంలో గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలు మహిళలు దుర్గా మాతకు, బొడ్రాయి కి రాగి బిందెలతో జలాభిషేకం నిర్వహించారు, జలాభిషేకానికి గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో శివార్ వెంకటాపూర్ గ్రామం కన్నుల పండుగగా మారింది. ధాన్యాధివాసము,పుష్పాదివాసము, శయ్యాధివాసము, మంగళహారతి, మంత్రపుష్పము,కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు అప్పల మాధవ శర్మ,కార్తీక్ ,శర్మ భావానంద శర్మ,గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు అండగాఉంటా.

**గుర్రపు మచ్చేందర్**



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**పెద్దశంకరంపేట పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందే విధంగా ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తానని గుర్రపు మచ్చందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చందర్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన అలిగే భూమయ్య ఇల్లు రెండు రోజుల క్రితం భారీ వర్షంతో కూలిపోవడంతో వారి కుటుంబాన్ని కలిసి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందించాడు. పేద ప్రజలకు అన్ని రకాలుగా మా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నమ్లిమెట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎంఏ బాసిత్, ఫౌండేషన్ సభ్యులు, గుర్రపు శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు సంగన్నగారి ప్రభు, బోండ్ల లక్ష్మీనారాయణ, జక్క కిషన్, తదితరులున్నారు.

# ఎస్సైకి సన్మానం




**అక్షర విజేత, మాక్లూర్ :** మాక్లూర్ పోలీస్టేషన్ కు నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ ను భాజపా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు ఎస్సైని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హన్మంతపూర్ పాఠశాలకు బ్యాగులు, స్టేషనరీ వితరణ

**అక్షరవిజేత, జనగామ :**జనగామ జిల్లా నర్మెట మండలం లోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాల లో లయన్స్ క్లబ్ జనగామకు చెందిన జోన్ ఛైర్మన్ ఫజ్జూరి జయహరి సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, టై,బెల్ట్,ఐడి కార్డులు పెన్నులు,పెన్సిళు ల్లు, స్టేషనరీలను వితరణ జేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లాడుతూ జోన్ చైర్మన్ పజ్జూరి జయహరి తాను పుట్టిన గ్రామానికి ఎంతో కొంత సహకారం చేయాలని, తాము చదువుకున్న పాఠశాల ఋణం తీర్చుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో వారి అవసరాలను తీర్చడానికి తోడ్పడితే వారు జీవితాంతం గుర్తు పెట్టుకోవడమే కాకుండా వారు ఉన్నత స్థానాలకు ఎదిగిన తర్వాత ఎంతోమంది పేదలను ఆదుకోవడానికి ముందుంటారని, ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అవసరాలను తీర్చడం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. దాత పజ్జూరి జయహరిని అభినందిస్తూ ఈ సమావేశంలో



పాల్గొన్న పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వి.ఆశలత, లయన్స్ క్లబ్ జనగామ ట్రెజరర్ కృష్ణ జీవన్ బజాజ్, మెంబర్ చిదురాల బాబు, తాజా మాజీ సర్పంచ్ పగడాల విజయ, గ్రామ పెద్దలు పగడాల నరసింహులు, ఉపాధ్యాయులు పి. విద్యావతి, పి. లలిత, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హతలున్న రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే

**మాజీ జడ్పిటిసి పత్తి నాయక్**

**అక్షర విజేత చెన్నారావుపేట** కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో ఆంక్షలు పెడుతూ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంపై,తెలంగాణ తల్లి విగ్రహం పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడం పై చెన్నారావుపేట మండల కేంద్రంలో భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పత్తి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతులకు రుణమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతూ రాష్ట్రంలో సగం మందికి కూడా అమలు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు. ముఖ్యమంత్రి మాట, మంత్రుల మాట పూటకో మాట లెక్క ఉందని అన్నారు. ఆగస్టు నెల పూర్తవుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో రైతులుకు



రుణమాఫీకి అర్హులుగా ఉంటే దీనిలో సగం మందికి కూడా రుణమాఫీ అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతులకు అండగా నిలబడి ధర్నా నిరసనకార్యక్రమంలోమాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ రఫీసర్పంచులు. కుమారస్వామి. జయ జనార్ధన్. పార్టీ సీనియర్ నాయకులు యాకయ్య. వెంకటేశ్వర్లు. కందిక విజయ్ సాదు నర్సింగరావు. కిరణ్,నవీన్,సుదర్శన్,సతీష్, సాగర్,రాజేందర్ రాజు. పసునూరి నవీన్ రాజకుమార్. మంజు. దంజి. బాబురావు. యాకూబ్. ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# మృతుని కుటుంబానికి కులస్తుల ఆర్థిక సహాయం

**అక్షర విజేత,పెబ్బేరు:**పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన పెంచికలపాడు కృష్ణయ్య అనారోగ్యానికి గురై ఈ నెల 20న మరణించాడు. హిందూ సంప్రదాయం ప్రకారం మూడు రోజుల కార్యక్రమాన్ని గురువారం రోజు గ్రామంలో నిర్వహించారు. కృష్ణయ్య కుటుంబం పరంగా చాలా వెనుకబడి ఉండటం,ఇద్దరు పిల్లలు తల్లితండ్రులు లేని అనాథలుగా,ఇల్లు పొలం కూడా లేని నిరాశ్రయులుగా మిగిలారు. గురువారం అట్టి కుమారులకు కార్యక్రమ నిమిత్తం పెబ్బేరు పట్టణ ముదిరాజ్ మిత్రులు,కుల పెద్దలు తమకు తోచినంత సహాయం చేస్తూ మొత్తం తొమ్మిది వేల రూపాయల నగదు డబ్బును అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి,అధ్యక్షుడు కురుమూర్తి,గోనెల సహదేవుడు,చింతకాయల భీముడు,సొప్పరీ బీచూపల్లి,యువజనసంఘం గౌరవ అధ్యక్షుడు సంగనమోని శ్రీనివాసులు,అధ్యక్షులు భరత్,శాఖపురం గ్రామ అధ్యక్షుడు చెన్నయ్య,సెక్రటరీ గువ్వలకథల్,ఉపసర్పంచ్ ఎల్లయ్య,మాజీ అధ్యక్షుడునారాయణ, సందకేశవులు,మదన్న,తిరుపతయ్య జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయలు వెంటనే ఇవ్వాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేశ్వరరావు**

**అక్షర విజేత దుగ్గొండి**దుగ్గొండి మండలం గిర్ని బావి కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారంగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు కు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేయాలని. రైతు భరోసా ఎకరాకు 15 వేల రూపాయలు వెంటనే వేయాలని రాస్తారోకో చేశారు ఈ కార్యక్రమంలో మాజీజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి మాజీ ఎంపీపీ కోమల భద్రయ్య మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు క్లస్టర్ ఇంచార్జిలు ఎన్నారై రాజకుమార్ కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి రంగారావు రాజు రజనీకర్ రెడ్డి తిరుపతిరెడ్డి మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు,



అక్షర విజేత

# దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కేర్ డిగ్రీ కళాశాల నందు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, చికిత్స కన్నా నివారణ మిన్న, దోమల నియంత్రణ ద్వారా దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటూ దోమల ద్వారా వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడువాపు, మొదలగు వ్యాధుల నియంత్రణతో పాటు ప్రజలందరూ దోమల ద్వారా వ్యాపించే ప్రాణాంతక వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగాప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్య%శీ%, కుటుంబ ఆరోగ్య%శీ%, సామాజిక ఆరోగ్య%శీ%, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనదని అన్నారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులు పై దృష్టి సారించాలని, కీటక జనిత వ్యాధులను నియంత్రణలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా ముఖ్యమైనవని, దోమల నియంత్రణకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు, పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు, సంపులు, ప్రతి శుక్రవారం (ఫ్రైడే డ్రైడే)శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెశ్న కిటికీలకు అమర్చుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్ లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని, అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, ఐఎస్ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా,అతి సారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం, కలుషితమైన నీరు, ఈగలు, దోమల ద్వారా కలిసితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా అతీసారా ,టైఫాయిడ్, నీళ్ల విరోచనాలు, ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా అంటు వ్యాధులు, జీవనశైలి వ్యాధులు, పోషకాహారము, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రత, స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ తో పాటు అర్సపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర%శీ% నుండి సునీత ఆశా కార్యకర్తపాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగములో ప్రక్షాళన



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరపాలక సంస్థ రెవెన్యూ విభాములో ప్రక్షాళనను నగర మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ చేపట్టారు. అలాగే ఇంటి నెంబర్ల కేటాయింపులో కీలక విభాగం అయిన రెవెన్యూ విభాగములో కొంత మంది బిల్ కలెక్టర్లను వారి సొంత విభాగానికి పంపుతూ ఉత్తర్వులు ఇవ్వనైనది. రెవెన్యూ విభాగం నుండి సొంత విభాగానికి పంపించిన వారి వివరాలు మల్లేష్ (పబ్లిక్ హెల్త్ వర్కర్), లక్ష్మణ్ (పబ్లిక్ హెల్త్ వర్కర్), సాయిరాం, సాయి విశ్వ ప్రకాష్ (పబ్లిక్ హెల్త్ వర్కర్), నరేష్ (పబ్లిక్ హెల్త్ వర్కర్), రాజేందర్ (పబ్లిక్ హెల్త్ వర్కర్), శంకర్ (పబ్లిక్ హెల్త్ వర్కర్) వీరి స్థానములో రెగ్యులర్ ఉద్యోగులను బిల్ కలెక్టర్లుగా నియమించారు. లింబాద్రి, గంగాధర్, అశోక్, ప్రేమ్, ఎమ్ గంగాధర్, రఫీక్, సాయన్న, శ్రీకాంత్, మహేష్, మధుసుదన్, ఎస్.గంగాధర్, సుమన్, రాజారాం, దత్తు, నరేందర్, ప్రమీలలు ఉన్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన బిల్ కలెక్టర్లు సలీముద్దీన్, మోహిణుద్దీన్, రవికుమార్ కాగా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విధులను శ్రీనివాస్, సుభాష్, గంగమల్లు, బాల్ రెడ్డి, శ్రీనివాస రావు కు కేటాయించారు. బిల్ కలెక్టర్ విధుల నుండి తొలగించిన బిల్ కలెక్టర్లతో ట్రేడ్ లైసెన్సులు, ఆస్తి పన్నుల విభాగములో సర్వేకు కేటాయిస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినారు. ఆరోపణలు ఎక్కువగా వస్తున్న రెవెన్యూ విభాగములో సంపూర్ణ ప్రక్షాళనకు కమిషనర్ దృష్టి సారించారు. ఇటీవల కాలంలో నగరపాలక సంస్థ పారిశుద్ధ్య, ఆరోగ్య విభాగములోను బదిలీలు చేసిన విషయం తెలిసిందే.

# మెగాస్టార్ చిరంజీవి నిత్య విద్యార్థి ... అలసిపోని నిత్య శ్రామికుడు

**కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్బాంధవుడు**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**అక్షరవిజేత,చిలకలూరిపేట :**మెగాస్టార్ చిరంజీవి నిత్య విద్యార్థి అని, . ఇప్పటికీ అలసిపోని నిత్య శ్రామికుడని, చిరంజీవి స్ఫూర్తితో పాఠాలు నేర్చుకుందామని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను బాలాజి కార్యాలయంలో మెగా అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ దశాబ్దాలుగా చిత్రసీమను ఏలుతున్న రారాజుని, ఎంతో మందికి స్పూర్తి మెగాస్టార్ చిరంజీవిని తెలిపారు. తెలుగు ప్రజలకు అన్నయ్యగా మారిన చిరు అభిమానుల కోసం ఎప్పుడూ ముందుంటారన్నారు. చిరంజీవి కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్బాంధవుడని వెల్లడించారు. అభిమానులను సేవా మార్గం పట్టించారు.అభిమానులు తనను అభిమానించటమే కాదు. ప్రజలకు అపన్న హస్తం అందించాలని చిరంజీవి ఆశిస్తారని వెల్లడించారు. మెగాభిమానుల్లో సేవాస్ఫూర్తిని నింపి నడిపించే దీపం చిరంజీవి అని, ఆయన సైతం కేవలం హీరోగానే కాదు.. సామాజిక సేవలోనూ చిరు ముందుంటారని వెల్లడించారు. ముఖ్యంగా సినీ కార్మికులకు.. నటీనటులకు తనవంతు సాయం చేస్తూ వారిని కష్టాల్లో ఆదుకుంటారని గుర్తు చేశారు. మెగాభిమానులకు సేవా స్ఫూర్తిని నింపి, తాను ఎంచుకున్న సేవా మార్గంలో రక్తదానం, నేత్రదానం, అనేక సేవలు చేసి ప్రజల హృదయాల్లో చెదరని ముద్ర వేశారని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో తానెప్పుడూ ముందుంటానని, అత్యవసర సమయాల్లో వారిని ఆదుకునేందుకు ఎంతటి స్థాయికి వెళ్లేందుకైనా వెనకాడనని చెప్పిన గొప్ప మనిషి మెగాస్టార్ చిరంజీవి అరంరాకె, . సినిమాల్లో తనను ఆదరించి ఉన్నత స్థితికి చేర్చిన ప్రజలపట్ల చిరంజీవి గారు చూపే నిబద్ధత ఇదని., ఆయన అభీష్టాన్ని అర్థం చేసుకుని వెన్నుదన్నుగా నిలిచింది మెగాభిమానులని గుర్తు చేశారు. రక్తం అందక ఎవరూ మృతి చెందకూడదనే సదాశయంతో రక్తదానం చేయాలని పిలుపునిచ్చిన చిరంజీవి మాటే శాసనంగా మెగాభిమానులు నిత్యం రక్తదానం చేస్తూనే ఉన్నారని వెల్లడించారు. జనసైనికులు, మెగా అభిమానులు చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు చేయలని పిలుపు నిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్



**అక్షర విజేత నర్సంపేట** వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నెపెల్లి గ్రామంలో జరిగిన ప్రేమ వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు. నర్సంపేట పట్టణానికి చెందిన కీర్తిశేషులు రాసమల్ల సుధాకర్ - జ్యోతి దంపతుల ప్రథమ కుమారుడు రాహుల్ రాజ్ కు లక్నెపెల్లి గ్రామానికి చెందిన బీసీ నాయకుడు లింగాల రాజు - కళావతి దంపతుల ఏక్కైక పుత్రిక వైష్ణవి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆయురారోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతో జీవితం కోనసాగించాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మనసారా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు భౌతిక కాయాన్ని కీ నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**అక్షర విజేత నర్సంపేట**సీనియర్ జర్నలిస్టు ఆంధ్రప్రభ మాజీ బ్రాంచ్ మేనేజర్ సిరిపురం తిరుపతి రెడ్డి మరణించగా ప్రెస్ క్లబ్ లోని వారి యొక్క భౌతిక కాయాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నాయకులు వివిధసంఘాల నాయకులు విలేకరులు పాల్గొన్నారు,

## మెగాస్టార్ చిరంజీవి 69 వ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద గురువారం మెగాస్టార్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకలు చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. పద్మ విభూషణ్ చిరంజీవి నటుడు గా వినోదాన్ని అందిస్తూనే మరోవైపు బ్లడ్ బ్యాంక్,ఐ బ్యాంక్ తన సామాజిక బాధ్యతగా చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌తో సేవలు అందిస్తున్నారని,కరోనా విపత్తలోనూ తన వంతు సేవలు అందించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘ అధ్యక్షుడు దూడం రామాంజనేయులు,నాయకులు దారం ఆదిరెడ్డి,వీరబతిని శోభరాణి,వీరబతిని ప్రసాద్,పృధ్విరాజ్,మంద నాంపెల్లి,నల్లపు మల్లేష్,తాటిపాముల జగదీశ్వర్,ఇమాం,షబ్బీర్, సంజీవ్,సల్మాన్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

అక్షర విజేత:చిగురుమామిడిచిగురుమామిడి మండలంలోని



సుందరగిరి గ్రామంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డితో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆపదలో అందుబాటులో ఉండే పథకం ఈ సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు.అనంతరం సీఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను గ్రామానికి చెందిన లబ్ధిదారులు జీల మల్లయ్య,పరశురాములు,లక్ష్మీ, రమేష్,ఎస్ కె ఇమామ్,కిష్టయ్యలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అమ్మ పేరు పథకంలో భాగంగా తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంట శ్రీను, మోర్తాడ్ మండల ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు మారోడి సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం రాజశేఖర్ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటాడమే కాకుండ, నాటిన మొక్కలను సంరక్షించి పెద్దవిగా చేసి, ప్రకృతిని పెంచుతామని తెలిపారు.

## ఎస్ఐ ను అభినందించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల నూతన ఎస్.ఐ.గా విక్రం భూపల్లి పదవి బాధ్యతలు చేపట్టిన నేపధ్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల సంతోష్, మోర్తాడ్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు సుదీర్ నాయక్, సుంకేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎం.సి గంగాధర్, పలువురు కాంగ్రెస్ నాయకులు నూతన ఎస్సై, విక్రమ్ భూపల్లి కి పూలమాలలు వేసి, శాలువాలుకప్పి అభినందనలు తెలియజేశారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:పెద్ద శంకరంపేట్. ఎలాంటి ఆంక్షలు విధించకుండా రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని 70 సంవత్సరాల నిండిన వృద్ధ రైతులకు అందరికీ పంట రుణాలు ఇవ్వాలని రైతు బీమా ఇన్సూరెన్స్ రుసుము వెంటనే చెల్లించాలని రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధువు వారి ఖాతాలోనే వెంటనే జమ చేయాలని రైతులకు రైతు భరోసా చెల్లించాలని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మండల రైతులు అన్నారు . బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పేట టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల రైతులు రోడ్లపై ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ రైతు బంధువు అధ్యక్షుడు సురేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ రమేష్ మాజీ ఎంపిటిసిలు దత్తు కో ఆప్షన్ యాదుల్ యాకూబ్ మాజీ సర్పంచ్లు శంకర్ గౌడ్ బెజవాడ నరసింహులు డైరెక్టర్ విజయ రావు పార్టీ అధ్యక్షులు దుర్గేష్ అహుజా నాయక్ రేకల శ్రీనివాస్ విట్టల్ నాయక్ కిషన్ సంఘరి సతీష్ మంగళ శ్రీనివాస్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ పేరు తో ఒక మొక్క నాటుదాం- సంరక్షిదాం

-ఎంపిడిఓ ఖాజా మొయినుద్దీన్

అక్షర విజేత: చిగురుమామిడి: వనమహోత్సవంలో భాగంగా నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పాంబండ వద్ద మండల ప్రత్యేక అధికారి పి శ్రీనివాస్, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్ లు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఒక్కరూ అమ్మ పేరు పైన ఒక మొక్కను నాటి అమ్మ పైన ఎంత గౌరవం ఉంటుందో అంతే గౌరవంతో మొక్కలను సంరక్షించాలన్నారు. అది భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుంది, పకృతి తల్లి లాంటిది దానిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో , ఉపాధి హామీ ఏపిఓ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అంజలి, పంచాయతీ కార్యదర్శి నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి ,దాసరి ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి. వినతి పత్రం అందజేత

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి పరిరక్షణ మణుగూరు ఏరియా మనుగడకై కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని ప్రభుత్వం స్పందించాలనీ కోరుతూ, ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం నాడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా. మాట్లాడుతూ, మణుగూరు ఏరియాలో ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి పనులు కొనసాగుతున్న గనులు మరో ఐదు లేదా ఆరు సంవత్సరాలలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనుందని ఇప్పటినుండే ప్రభుత్వం స్పందించి మణుగూరులో కొత్త భూగర్భ గనుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. 1974లో నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గారి చేతుల మీదుగా ప్రారంభమైన పీకే-1 అనంతరం పీకే-2, పీకే-3 ఓసి-1, ఓసి-2, ఓసి-3, సెంటినరీ ఓసి, ఓ సి-4 మణుగూరు ఓసి గనుల ఏర్పాటుతోపాటు విస్తరణలతో సింగరేణి తో పాటు మణుగూరు పట్టణం కూడా ఎంతో అభివృద్ధి చెందిందని ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి బొగ్గు గనులు కీలకపాత్ర పోషించాయన్నారు అశ్వాపురం భారజల కర్మాగారం, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బి టి పి ఎస్)నిర్మాణాలతో మణుగూరు పురోగతికి మరింత తోడ్పాటు అందించాయనీ చెప్పటంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కూడా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి దొరుకు తుందినీ కానీ ప్రస్తుతం నడుస్తున్న బొగ్గు గనుల్లో బొగ్గు నిండుకొందని దీంతో అనివార్యంగా కొద్ది సంవత్సరాలలో గనులు మూతపడనున్న నేపథ్యంలో మణుగూరు అభివృద్ధి పై నీలి నీడలు కమ్ముకున్నాయన్నారు. ఈ ప్రాంత శాసనసభ్యులుగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని మణుగూరు ప్రాంతంలో ఎక్కువమందికి ఉపాధి దొరకటంతో పాటు పర్యావరణానికి నష్టం కలిగించని మరికొన్ని కొత్త భూగర్భ గనుల ఏర్పాటు చర్యలు చేపట్టాలని మణుగూరు మనుగడను కాపాడాలని నిర్వాసితులకు స్థానిక నిరుద్యోగులకు ఉపాధి దొరికే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, పి వై ఎల్ నాయకులు సాధన పల్లి రవి, ఆర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు లక్షల రుణమాఫీ అందించాలంటూ రాస్తారోకో

అక్షర విజేత, మోర్తాడు : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో గల బస్టాండ్ ముందు గల జాతీయ రహదారిపై మోర్తాడ్ మండల అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకో అనంతరం మండల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటి వరకు రుణమాఫీ అందరికి అందిస్తామని చెప్పిన సీ.ఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొద్ది మందికే చేసి, మిగతా వారికి మొండి చెయ్యి చూపి మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందించకపోవడం పట్ల నిరసనగా రాస్తారోకో చేపట్టడం జరిగిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేయకుండ, దరఖాస్తుల పేరిట అధికారుల చుట్టూ తిప్పుకొని,కాలయాపన చేస్తూన్నారని బిఆర్ఎస్ నాయకులుఅన్నారు. 2లక్షల రుణమాఫీ ప్రతి ఒక్క రైతుకు షరతులు లేకుండా పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తుల పేరిట ఆలస్యం చేస్తే ఊరుకునేది లేదని, మరింత ఉద్యమ రూపంలో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, రైతు నాయకులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# జిల్లాలో అక్రమ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి

**జిల్లాలో విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలు అధికారులు సిబ్బందికి ప్రశంసా పత్రాలు**

**నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా పోలీస్ అదికారులందరికీ పలు కీలక సూచనలు చేసిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్.**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నాడు జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ల ఎస్ .హెచ్ . ఓ. లతో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధికారులందరికీ పలు కీలక సూచనలు చేసారు ముఖ్యంగా అధికారులంతా విసిబిల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత పెంచాలన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు పట్టణాల్లో వార్డుల సందర్శనలు పెరగాలన్నారు స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు సంబంధిత ప్రాంతాల్లో శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు ఏదైనా సమస్య తలెత్తినదని తెలిసిన వెంటనే స్పదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు డయల్ హండ్రెడ్ ద్వారా వచ్చే కాల్స్ కి వీలైనంత తొందరగా స్పందించి క్రైమ్ సీన్ కి తొందరగా చేరుకోవాలని దాని ద్వారా నేర తీవ్రతను తగ్గించే వీలవుతుందని తెలియజేశారు. డయల్ 100 ద్వారా వచ్చే ప్రతీ ఫిర్యాదును వాస్తవంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు సమాజంలో పదే పదే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారితో పాటు ప్రజలను మోసం చేసే వారి పై ఖచ్చితంగా షీట్లను తెరవాలన్నారు వయసు మళ్ళిన దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని సంవత్సరాల పాటు సత్ప్రవర్తనతో మెదిలే వారిని గుర్తించి వారిపై గల షీట్ లను సమీక్షించి వాటిని తొలగించాలని సూచించారుదేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలుపై ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధతో ఏర్పడే సమస్యలకు తదనుగునంగా కేసులు నమోదు చేసి వాటిని అమలు పరచాలన్నారు సంఘటనకు అనుకూలంగా నమోదు చేయు సెక్షన్ల విషయంలో సందేహాలు ఏర్పడితే నివృత్తి చేసుకోవాలన్నారు ఇటీవల అక్రమ గంజాయి రవాణా మరియు వాడకం పెరిగిపోతున్నందున దానిని అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో దృష్టి కనబరచి ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ద్వారా కేసులు నమోదు చేయాలన్నారుసైబర్ నేరాల్లో నియంత్రణకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్ లను నియమించామని సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందించి , బాధితులకు సహకరించి 1930 కి ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి సమాచారం అందించి అకనాలెడ్జ్ ని పొందాలని, దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేశామనీ తెలియ చేసారు సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజలలో అవగాహన తీసుకురావడానికి ప్రత్యేకంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు అత్యవసర సమయాలలో డైల్ 100 ఎలా గుర్తుకు వస్తుందో అదేవిధంగా సైబర్ నేరానికి గురి అయిన వారికి కూడా 1930 నెంబర్ గుర్తుకు రావాలని, ఆ విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు డివిజన్ ల వారిగా రోడ్డు ప్రమాదాల పై సమీక్ష చేసారు ఒకే చోట పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి వాటికీ గల కారణాలను తెలుసుకుని అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ట్రాఫిక్ నియమాలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు జిల్లాలో పోలీస్ స్టేషన్ ల వారీగా చాలా కాలంగా పెండింగ్ లో వున్న కేసుల వివరాలు అందుకు గల కారణాలను తెలుసుకున్నారు త్వరితగతిన కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే పెండింగ్ వారెంట్లను ముఖ్యంగా భౌతిక నేరాలకు సంబందించిన వాటిని అమలయ్యేలా చూడాలన్నారు అక్రమ ఇసుక రవాణా పశువుల అక్రమ రవాణా అక్రమంగా పి డి ఎస్ బియ్యం తరలింపు, మట్కా నిషేధిత ఆన్లైన్ గేమింగ్ పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కు పాదం మోపాలన్నారు పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేయటమే గాక, వీలైనంత తొందరగా ఛార్జ్ షీట్లు సైతం దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారురానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల వివిధ గ్రామ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునేలా చూడాలని తెలియజేశారుఅనంతరం ఉత్తమ సేవా పథకం, సేవ పథకం పొందిన పలు అధికారులను ఎస్పీ అభినందించారు వారి వివరాలు

ఉత్తమ సేవా పథకం

1)జి.పోశెట్టిగారు ఎ.ఎస్.ఐ వాంకిడి పిఎస్

సేవ పథకం

2)%×%. గణేష్ హెచ్ సి హెచ్

3) సంజీవ్ కుమార్ పాల్ హెచ్ సి ఇస్గాం పీఎస్

4)%వా%. చిన్నయ్య ఏ ఆర్ హెచ్ సి ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్

వీరితోపాటు విధులలో మంచి ప్రతిభ కనబరిచి దోషులకు శిక్ష పడడంలో కృషిచేసిన పోలీస్ అధికారులు మరియు కోర్టు సిబ్బంది

1. రెబ్బెన సిఐ చిట్టిబాబు
2. జై నూర్ సీఐ రమేష్
3. కాగజ్ నగర్ టౌన్ ఎస్సై డి రమేష్
4. జైనూర్ పోలీస్ స్టేషన్ చెందిన కానిస్టేబుల్ ఇంధన్
5. రెబ్బెన పోలీస్ స్టేషన్కు చెందిన ఉమేష్వర్ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు

వీరితో పాటుగా రెబ్బెన పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదు దారులలో ఒకరికి ఫిట్స్ వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వారిని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రాణాలు కాపాడడంలో కృషిచేసిన నలుగురు డబ్ల్యూపిసిలు

1. స్వప్న
2. హారిక
3. రజిత
4. లావణ్యలను అభినందించారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్ డిసిఆర్బి సిఐ రాణా ప్రతాప్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఆంక్షలు లేని 2 లక్షల రుణమాఫీ కోసం ధర్నా




**అక్షర విజేత మల్యాల కొండగట్టు**రైతులకు ఆంక్షలు లేకుండా 2 లక్షల లోపు రైతులకు రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు గురువారం మల్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు బిఆర్ఎస్ నాయకులు మరియు రైతులు ధర్నా చేసి ఎమ్మార్వో మునీందర్ కు వినతి పత్రం సమర్పించారు.రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ మొత్తం చేశామని సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నేతలకు రైతుల ఆందోళనలు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు.సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ రామోహన్ రావు,తిరుపతి రెడ్డి,రవి,మధుసూదన్ రావు,త్రినాథ్,సురేష్,సంజీవ్, ఆజహర్,రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటిన అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలోని పలు వీధులలో రోడ్ల గుండా అమ్మ పేరు కార్యక్రమంలో భాగంగా మోర్తాడ్ మండల ఎంపీడీఓ తిరుమల, ఎంపీఓ శ్రీధర్, మోర్తాడ్ గ్రామ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది సైతం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ పేరు కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తామని, ప్రకృతి పెరిగేందుకు కృషి చేస్తామని మండల ఎంపీడీఓ తిరుమల, ఎంపీఓ శ్రీధర్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్ లు పేర్కొన్నారు.

## పలు వివాహా శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ నియోజక



వర్గంలో జరిగిన పలు వివాహా వేడుక మహోత్సవ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా హాజరై నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువజన విభాగ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండీ.. వాటిని పరిరక్షించండీ

**సీనియర్ నేత యనమల రాజేష్ పిలుపు .**

**అక్షర విజేత కోటనందూరు.**పర్యావరణ పరిరక్షణ మనందరి



సామాజిక బాధ్యతగా గుర్తెరిగి మొక్కల నాటాలని తెలుగు దేశం సీనియర్ నేత యనమల రాజేష్ పిలుపు నిచ్చారు.తొండంగి మండలం గోపాలపట్నం పాఠశాలలో తల్లి పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్నికి శుభారంభం చేసిన రాజేష్ మొక్కలు నాటి సరిపెట్టుకోకుండా వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.అంతకుముందు హేచరీ రంగాన్ని కి చెందిన పీసీఆర్ లాబ్ ను రాజేష్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో టీడీపీ నేత కొయ్యా శ్రీను, సప్తగిరి హేచరీ అధినేత పెదబాబు, యాదాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## విషజ్వరాలపై అప్రమత్తమైన వైద్య సిబ్బంది



మునిసిపాలిటీ పలు వార్డ్ లలో బ్లడ్ శాంపిల్ సర్వే

**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రీహరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు ఆరోగ్య ఉప కేంద్రాలైన పెబ్బేరు-ఏ,బి,మరియు వివిధ వార్డ్ లలో గత కొన్ని రోజుల నుండి జ్వరము తో బాధపడుతున్న పట్టణ ప్రజలకు బ్లడ్ శాంపిల్ కలెక్ట్ చేసి,అట్టి బ్లడ్ శాంపిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ల్యాబ్ టెస్ట్ కు పంపించడం జరిగిందని వైద్య సిబ్బంది తెలిపారు.ఫివర్ సర్వే లో నిర్ధారణ అయిన రోగులకు చికిత్స,మాత్రలు అందించటం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు,డాక్టర్ సుధారాణి,కౌన్సిలర్స్ అక్కమ్మ ,అశ్విని సత్య నారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్,ఏఎన్ఎమ్ లు,ఆశ కార్యకర్తలు, బ్రీడింగ్ చెక్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ.....

సి ఎం ఓ నాగేశ్వరరావు.



**అక్షర విజేత కోటనందూరు.** కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో కోటనందూరు గ్రామములో గల భవిత కేంద్రంలో అకస్మాత్తుగా కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష ఐ ఈ కోఆర్డినేటర్ మరియు సీఎంవో చామంతి నాగేశ్వరరావు అకస్మాత్తుగా తనిఖీ గురువారం చేయడం జరిగినది. తనిఖీల్లో భాగంగా భవిత సెంటర్ లో ఉన్న రికార్డులు మరియు రిజిస్టర్లు అన్ని తనిఖీ చేసి సంతృప్తి నీ తెలియజేశారు. పిల్లలతో ఇంట్రెస్ట్ అవడం జరిగినది. సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు సంబంధించి యు డి ఐ డి కార్డ్స్ పిల్లలు అందరకు వచ్చేలాగా ప్రయత్నం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుని ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన జగరంపల్లి జయరాజ్ (36) అనే వ్యక్తి ఈనెల 10వ తేదీన పాలెం గ్రామంలోని తన ఇంటి నుండి నిజాంబాద్ వెళు తున్నానని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి వెళ్లాడని, ఇప్పటివరకు ఇంటికి రాకపోవడంతో



కుటుంబ సభ్యులైన తండ్రి జగారంపల్లి వెంకన్న మోర్తాడ్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విక్రం తెలిపారు. ఈనెల 10వ తేదీన ఉదయం పాలెం గ్రామంలోని తమ ఇంట్లో నుండి నిజాంబాద్ వెళుతున్నాను అని చెప్పి ఇప్పటివరకు రాలేదని, ఈ వ్యక్తిని గుర్తు పట్టడం కోసం తెలుపు రంగులో ఉంటాడని, ఎత్తు 5.9 వరకు ఉంటాడని, ఈ వ్యక్తి ఎవరికైనా కనిపించిన వెడల, స్థానిక పోలీసులకు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## పీఆర్టియు మండల నూతన కార్యవర్గం ఏర్పాటు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల పిఆర్టియు నూతన కార్యవర్గం ప్రాథమిక సభ్యుల అభిప్రాయ మేరకు ఏకగ్రీవంగా నూతన మండల కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం మోర్తాడ్ మండల ఎంపీడీఓ సమావేశం హాలులో పిఆర్టియు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024-26 కు సంబంధించిన పిఆర్టియు టీఎస్ మోర్తాడ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మోర్తాడ్ మండల పీఆర్టియు అధ్యక్షులు మగ్గిడి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ప్రగతి కుమార్, అసోసియేట్ అధ్యక్షులు రవి, మహిళ ఉపాధ్యక్షురాలు ఏ.మాణిక్యం, మండల కార్యదర్శి పి. రాములు, నూతన కార్యవర్గ సభ్యులకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.మోహన్ రెడ్డి, వెంకటేశ్వర గౌడ్, ప్రమాణ స్వీకారం చేయించి, శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి ఎన్.ఆంధ్రయ్య, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు




తుమ్మల లక్ష్మణ్ పటేల్, బోధన్ డివిజన్ అధ్యక్షులు ఎంబల్లి శంకర్, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెంట జలంధర్, పతాని గంగాధర్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, దేవానందం, కిషన్, అంజాద్, ఎన్నికల నిర్వహణ అధికారి గంటఅశోక్, వివిధ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలి

**అక్షర విజేత, మోర్తాడ్ :** ప్రభుత్వ విద్యా రంగంలో మౌలిక సమస్యలు పరిష్కరించి, విద్యారంగ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్, ఏర్గట్ల మండలాలలో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయా మండలాలలోని పలు పాఠశాలలను సందర్శించి,పర్యటించి ఉపాధ్యాయులతో డి.టి.ఎఫ్. సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, వెంటనే స్థానిక జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలన్నారు. పిఆర్సి జూలై 2023 తో గడువు ముగిసినందున, వెంటనే రిపోర్టులు తెప్పించుకొని ప్రభుత్వం అమలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డీ ఏ.లను, వేంకటనే ప్రకటించాలన్నారు. బదిలీలు పొందిన ఉపాధ్యాయులను, సబ్స్టిట్యూట్ తో, సంబంధం లేకుండా విడుదల చేయాలని, గత పదోన్నతులలో జరిగిన అక్రమాలపై విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని, అన్యాయానికి గురైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నింటిని చెల్లింపులు జరపాలని, 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసును గుర్తించి



ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సి. పి. ఎస్. ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న మొదటి మూడు తరగతులను అంగన్వాడీలో విలీనం చేయాలని ప్రతిపాదనలు ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు నిర్వహించాలని, గత రెండు దశాబ్దాలుగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను, నియమించకపోవడం వల్ల విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, తక్షణమే ఎంఈఓ తో పాటు డిప్యూటీ డివో పోస్టులను భర్తీ చేయాలని, తద్వారా విద్యారంగ ప్రతిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి.దాసు, రాసరి పెంటన్న షేక్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

-మాయమాటలతో అన్నదాతలకు కుచ్చుటోపి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

-తెలంగాణ దేవుళ్లపై ఓట్లు వేసి అభాసుల పాలైన సీఎం రేవంత్ రెడ్డి

-బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న రైతన్నలను ఆదుకోవాలి

-నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి చేయాలని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో మాయ చేసి అన్నదాతల ఆగ్రహాన్ని చల్లార్చడానికి మంత్రులు చేస్తున్న ప్రయత్నాలు విఫలమ య్యాయని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ జరగలేదంటూ బ్యాంకుల మీదికి తోసేస్తున్నారని ఆయన ఆరోపించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి సంతకం రుణమాఫీ మీద చేస్తానని చెప్పి మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి, పార్లమెంట్ ఎన్నికల కోసం ఓట్లు దండుకోవడానికి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయాల మీద ఓట్లు వేసి, ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగిందని, తీరా గెలిచిన తర్వాత షరతులతో రుణమాఫీ చేసి రైతుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఆయన దుయ్యాబట్టారు. డిసెంబర్ లో చెప్పింది రూ.49 వేల కోట్లు, జనవరి వచ్చేసరికి రూ.40 వేల కోట్లు, జూలై నాటికి రూ.31 వేల కోట్లు, చివరికి బడ్జెట్లో ఇచ్చింది రూ.26 వేల కోట్లు అని, చివరకు చేసింది రూ.17 వేల కోట్లేనని, తీరా రుణమాఫీ అయింది 7500 కోట్లే అని అన్నారు. 41.78 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మందికి రుణమాఫీ అయిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేసిన రైతు ద్రోహి ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని తెలిపారు. దేవుళ్లను కూడా వదలకుండా ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 6 గ్యారంటీలు అట్టకెక్కిపోయాక, రైతు రుణమాఫీ తుంగలో తొక్కి రైతులకు అన్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి శరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, లేకుంటే మరో ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రం నాయకులు రామ్ కిషన్ రావు, నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్ప రాజు, రవిచందర్, మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎనగందుల మురళి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కాంగ్రెస్ రైతు రుణమాఫీ పెద్ద మోసం..

## నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**అక్షర విజేత, నారాయణఖేడ్:** తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే రైతు రుణమాఫీపై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని,రైతులను మోసం చేయడం కాంగ్రెస్ కి కొత్తేమి కాదని పరకాల మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు అన్నారు.రుణమాఫీ పై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై రణం చేసేందుకు,అన్నదాతకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద వివిధ మండలాలు మరియు పట్టణానికి చెందిన రైతులతో కలిసి రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పింది 40 వేలా కోట్లు,ఎస్ ఎల్ బి సి లో చెప్పింది 49 వేల 500 కోట్లు,కేబినెట్ లో చెప్పింది 30 వేల కోట్లు,మొన్న ప్రకటించింది 17900 కోట్లు,కానీ ఇప్పటివరకు రైతులకు చేరింది కేవలం 7500 కోట్లు మాత్రమేనని తెలిపారు.ముందు చెప్పిన రైతుల లెక్క మాత్రం 47 లక్షలు రుణమాఫీ చేసింది మాత్రం 17934 కోట్లు 22 లక్షల రైతులకు మాత్రమే..మిగతా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి మొత్తం రుణమాఫీ చేశామని డ్యాన్సులు చేస్తారు,ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని మంత్రులు చెప్తారు.ఈ పొంతనలేని మాటలతో రైతులను మళ్ళీ మోసం చేయాలని చూస్తే రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికే రైతుబంధు ఎగ్గొట్టారు,అదే తరహాలో రుణమాఫి కూడా ఎగ్గొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి సారి చేసిన లక్ష రుణమాఫీలోనే 35 లక్షల మంది రైతులకు 17 వేల కోట్లు మాఫీ చేసింది.మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీకి 18 వేల కోట్లు మాత్రమేనా అని ప్రశ్నించారు.ఈ ఒక్క మాట చాలు కాంగ్రెస్ చేసిన మోసం ఏంటో చెప్పడానికి.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు రుణమాఫీ,రైతుబంధు ద్వారా లక్షా రెండు వేల కోట్లు పారదర్శకంగా రైతుల ఖాతాల్లో జమచేస్తుందని గుర్తు చేశారు.రేషన్ కార్డు,ప్రభుత్వ ఉద్యోగం,ఇన్కమ్ టాక్స్,పాస్ బుక్కులో పేర్లు లేవంటూ కుంటూ సాకులు చెబుతూ,కొర్రీలు..కోతలు పెట్టి అన్నదాతలను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.బ్యా%శీ%కుల చుట్టూ..అధికారుల చుట్టూ రైతులు తిరగలేక అటు వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆగమతున్నారు.రైతు భరోసాను ఎత్తగొట్టి రైతు రుణమాఫీ పేరుతో రేవత్ రెడ్డి చేసిన డ్రామా పేలయ్యింది.కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ రైతన్నలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారు.రేపటి నుండి కాంగ్రెసోళ్లు ఊళ్ళల్లో తిరగలేని పరిస్థితి ఉన్నటుందన్నారు.అసలు ఈ ప్రభత్వానికి రుణమాఫీ ఎంత అయ్యిందో తెలుసా..? లేదా..?.ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ అయ్యేదాకా ఆగేది లేదని స్పష్టం చేశారు.కాంగ్రేస్ మెడలు వంచి రుణమాఫీ చేయిస్తాం.స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గ రైతులపైన నిజంగా ప్రేమ ఉంటే నియోజకవర్గంలో ఇంకా రుణమాఫీ కానీ రైతుల జాబితా సిద్ధం చేసి వెంటనే రుణమాఫీ చేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసిలు నరసింహారెడ్డి, ఆంజనేయులు సీట్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, రాజా మాజీ ఎంపీపీలు జంగం శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ లు విటల్, ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విఠల్ రావు పటేల్, రాంసింగ్, పండరి, నారాయణఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ సాయి రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి,మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, తాజా మాజీ సర్పంచులు, తాజా మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,%జూఖఎం% చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీడింగ్ ప్రోగ్రాంపై శిక్షణ కార్యక్రమం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని గంగస్తాన్ ఫేజ్-2 వివేకానంద ధ్యాన మందిరములో సూపర్ వైజరీ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాంపైన గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ పాల్గొని లోపపోషణని తగ్గించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ సమన్వయముతో పని చేయాలని అన్నారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యత పైన దృష్టి పెట్టాలని, సూపర్ వైజరీ సప్లి మెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. మాస్టర్ ట్రైనర్స్ పాల్గొని సూపర్ వైజరీ సప్లిమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో ఆరు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి షేక్ రసూల్ బీ, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ రాజశ్రీ, సీడీపీఓ లు, మెడికల్ ఆఫీసర్ లు, ఐసీడీస్, హెల్త్ సూపర్ వైజర్ లు పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలి

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,** జిల్లాలో నమోదు అవుతున్నా కేసులలో అధికారులు పకడ్బదీగా పారదర్శకంగా విచారణ చేపట్టి కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడే విధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.గురువారం రోజున జిల్లా పోలీస్ అధికారులతో నేర సమిక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేసి కోర్టు లలో నిందుతులకు శిక్షలు విధముగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు.ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు. జిల్లాలో హిస్టరీ, రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠినంగా వ్యహరించాలన్నారు. గ్రామాల్లో, పట్టణాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఏర్పాటు చేసి వారిని సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు.నేర నియంత్రణలో విలేజ్ పోలీస్ అధికారి కీలక పాత్ర అని జిల్లాలో గ్రామ స్థాయిలో విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోలని తద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ సులబతరం అవుతుందన్నారు.నేర పరిశోధనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత ను ప్రజలకు అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.గ్రామాల్లో, మండల కేంద్రాల్లో,పట్టణ కేంద్రాల్లో ఎలాంటి అనుమతులు లేకుండ ఫ్లెక్సీస్ ఏర్పటు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని,పండగలు,వివిధ జాతర సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీ.జే ల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే ఉపయోగించినట్లు అయితే కేసులు నమోదు చేసి డి.జే లు సీజ్ చేయాలని ఆదేశించారు.వివిధ కారణాలతో రోడ్ల మీదకు వచ్చి రాస్తా రొక,దార్నా ల పేరుతో ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.జిల్లాలో అక్రమ గంజాయి రవాణా,గుడుంబా,అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ లపై ఉక్కుపాదం మోపాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో స్పెషల్ డ్రైవ్ లు ఏర్పాటు చేసి మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా,నెంబర్ ప్లేట్ లేకుండా,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై,డ్రంక్ అండ్ డ్రైవ్,ఓపెన్ డ్రింకింగ్ లపై, నిబంధనలకు విరుద్ధంగా సైరెన్ ఉపయోగించే వాహనాలపై దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ ,సిఐ లు,ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** ఇంటిలో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాగజ్ నగర్ లో చోటుచేసుకుంది సర్ సిల్క్ ఏరియాలో నివాసముంటున్న శివప్రసాద్ 37 ఎస్పీ పేపర్ మిల్లులో పని చేస్తున్నాడు ఇతనికి పదేళ్ల క్రితం వివాహం కాగా గత 8 సం. ల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మద్యానికి బానిసైన శివప్రసాద్ గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అంజయ్య తెలిపారు మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు



# కామ్రేడ్ నారయ్య మృతి పార్టీకి తీరని లోటు సీపీఐ...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ మండలం ముదిగొండ గ్రామ శాఖ సీపీఐ సీనియర్ సభ్యులు కామ్రేడ్ బొడ్డుపల్లి నారయ్య మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం నారయ్య పార్థివదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పార్లపల్లి కేశవరెడ్డి, మండల కౌన్సిల్ సభ్యులు గంగలి పర్వతాలు, ముదిగొండ గ్రామ శాఖ సీపీఐ సభ్యులు పాల్గొన్నారు.

# మండప నిర్మాణానికి భూమి పూజ..



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అనుబంధంగా అమ్మవారి స్వర్ణ రథం కోసం నిర్మిస్తున్న మండపానికి గురువారం పూజ నిర్వహించారు. ఆలయ స్వర్ణ రథ నిర్మాణనికి దాతలు సహకరించాలని కోరారు. భూమి పూజ, గణపతి పూజ, నవగ్రహ పూజ, వాస్తు పూజతో పాటు అష్టదిగ్బంధనం, శంకు పూజ నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం నాయకులు మల్లయ్య, మురళి, వాస వెంకటేశ్వర్లు, ఆర్వీటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సుబ్బారావు పాల్గొన్నారు.

# ఎస్సైగా రజనీకాంత్ బాధ్యతలు స్వీకరించారు




**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలో గల ముప్కాల్ మండల నూతన ఎస్ఐ గా గురువారం వి.రజినీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. ముప్కాల్ మండల ఎస్సై గా విధులు నిర్వర్తించిన సిహెచ్ భాస్కర్ చారి కుంటాల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా, నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వి.రజనీకాంత్ గతంలో నిర్మల్ జిల్లాలోని కల్లూరు, కుంటాల మండలాల ఎస్ఐ గా విధులు నిర్వర్తించినట్లు నూతన ఎస్సై తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## నవ వధువుకు ఆర్థిక సహాయం



అక్షర విజేత గజ్వేల్ :సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామాని చెందిన కమ్మరి బుజ్జమ్మ కూతురు సుప్రియ వివాహనికి మాజీ ఎంపీపీ పాండుగౌడ్ 3000,మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం 5000,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి 3000, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి 500/- తోట బాలకృష్ణ 500/- ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ ఎర్రబాగు అశోక్, బబ్బురి నర్సింలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ ను అప్పగించిన ట్రాఫిక్ ఏఎస్సై

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని పాత



మున్సిపల్ కార్యాలయం వద్ద హరిసింగ్ అనే వ్యక్తి అనారోగ్యంతో కిందపడిపోగా గమనించిన ఓ వ్యక్తి పైకి లేపి పక్కన కూర్చోబెట్టాడు. హరిసింగ్ కోలుకున్న తర్వాత తన ఫోన్ కనిపించక పోవడంతో ధర్నా చౌక్ లో డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ ఏఎస్సై కోటేశ్వర్ రావుకి విషయం చెప్పాడు. అప్పటికే హరిసింగ్ భార్య హరిత తన భర్తకు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఆందోళన చెందింది. ట్రాఫిక్ ఏఎస్సై బాధితుడు హరిసింగ్ ఫోన్ మిస్సింగ్ పై విచారణ చేపట్టగా అర్సపల్లిలోని ఇలియాస్ వద్ద ఉన్నట్లు గుర్తించారు. బాధితుడు హరిసింగ్ అతని భార్య హరితలకు ఏఎస్సై కోటేశ్వర్ రావు ఫోన్ అప్పగించారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మద్యం సేవించి వాహనం నడిపిన 15 మందిని ట్రాఫిక్ పోలీసులు కోర్టులో హాజరుపర్చగా వారిలో 12 మందికి జరిమానా విధించగా ముగ్గురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు. బుధవారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా 15 మంది మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని గురువారం కోర్టులో హాజరుపర్చగా 12 మందికి రూ.31,500 జరిమాన విధించగా, ముగ్గురికి 2 రోజులు జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు.

## నన్నపనేని నరేందర్ పై ఆగ్రహించిన వాహనాదారులు

వరంగల్పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వద్ద కేటీఆర్ పిలుపుమేరకు రైతు రుణమాఫీ పై ధర్నా నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు సహనం కోల్పోయారు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ వాహనదారులు అసహనం వ్యక్తం చేసారు. అత్యవసర పనులకు ఆటంకం కలిగేలా ధర్నాలు ఏంటని వాహనదారుల మండిపడ్డారు.

## షరతులు లేకుండా భేషరతుగా రైతు రుణమాఫీ చేయాలి

-పెబ్బేరు మండల బిఆర్ఎస్ నేతలు

-మునిసిపల్ ఛైర్మన్ కరుణశ్రీ సాయినాథ్



అక్షరవిజేత, పెబ్బేరు:కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని పెబ్బేరు పట్టణ తహసీల్దార్ కార్యాలయం వద్ద పట్టణ,మండల బారాస పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏకకాలంలో రుణమాఫీ అని అబద్దపు హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చాక అంక్షల పేరుతో రైతులను అరిగోస పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు.పొలాల్లో కష్టపడిన రైతులను నట్టేట ముంచే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు.వైస్ చైర్మన్ కర్రెస్వామి మాట్లాడుతూ డిసెంబర్ 9 నుండి రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఆగస్టు 15 వరకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు.నేతల మాటల్లో ఒకలా,బడ్జెట్ లో మరోలా,వాస్తవ పరిస్థితి ఇంకోలా లెక్కలతో మభ్యపెట్టడం ప్రభుత్వ పనితీరుకు,హామీల అమలు తీరుకు నిదర్శనం అన్నారు. రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చారు కానీ నిధులు మాత్రం విడుదల చెయ్యలేదన్నారు.వరికి బోనస్ ఇస్తామని సన్నరకం వడ్లలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారని పూటకో మాట,రోజుకో విధానం అన్నట్లుగా ఉందని ఏద్దేవా చేశారు.తొమ్మిది నెలలు అధికారం గడిచిన అరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు.పంటలకు ఎస్అర్ఎస్ఎస్పీ ద్వారా పంటలకు నీరు అందించే పరిస్థితి లేదని,కేసీఆర్ పై కక్ష్యతో రైతుల నోట్లో మట్టి కొట్టడం సరికాదన్నారు. రైతులను ఆదుకునే ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు.తెలంగాణ జాతిపిత అయినటువంటి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ఇష్టారితిన మాట్లాడడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,నాయకులు,రైతులు,మహిళలు,కార్యకర్తలు,బిఆర్ ఎస్ పార్టీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా కట్టడికి పూర్తి చర్యలు

- అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవు
- జిల్లాలో 3 డిపోలలో 1,84,519 మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం అందుబాటులో కలదు
- 58 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అమ్మకం ద్వారా జిల్లాకు రూ.91 లక్షల ఆదాయం చేకూరిందిలి
- జిల్లాలో ఇప్పటివరకు 74 వాహనాలను సీజ్ చేశాం
- ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సి సి కెమెరాల నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం: జిల్లా కలెక్టర్



అక్షర విజేత , చిత్తూరు బ్యూరోజిల్లాలో 3 డిపోలలో 1,84,519 మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం అందుబాటులో కలదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా సచివాలయం సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి మణికంఠ చందోలుతో కలసి ఇసుక విదానంకు సంబందించిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ధరకు ఇసుకను ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఇందుకు సంబందించి జిల్లాలో రవాణా శాఖ, మైన్స్, సంబంధిత శాఖ అధికారులతో ఏర్పాటైన కమిటీ స్థిరమైన రవాణా ఛార్జీలతో కలిసి ఇసుకను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇసుక విదానమునకు సంబంధించి ఇసుక అక్రమ రవాణా కట్టడికి వినియోగదారులు, డి టి సి, ప్రజలు, పోలీసులు, మీడియా నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నామని ప్రతి 15 రోజులకు ఒక సారి శాస్త్రీయంగా సర్వే చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 58 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అమ్మకం ద్వారా జిల్లాకు రూ.91 లక్షల ఆదాయం చేకూరిందని, ఇసుక అక్రమ రవాణా కట్టడికి పూర్తి చర్యలు చేపడుతున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 74 వాహనాలను సీజ్ చేశామని, ప్రతి వాహనం నుండి 4 నుండి 5 మెట్రిక్ టన్నులు ఇసుకను తీసుకోవడం జరిగిందని దాదాపు 3,50,000 వరకు అపరాద రుసుము రూపంలో వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సి సి కెమెరాల నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ఇసుకను తరలించే వాహనదారులు నిర్ణయించిన ధరలకు అందజేయాలని తెలిపారు. గత 45 రోజుల నుండి జి ఎస్ టి, సీనరేజ్, జె సి బి లోడింగ్ చార్జెస్, ఎన్విరాన్మెంట్ టాక్స్ కలిపి ఒక మెట్రిక్ టన్నుకు రూ. 155 చెల్లించవలసి ఉంటుంది ప్రతి రోజూ 2 డిపోల నుండి ఇసుక అమ్మకం జరుగుతున్నది. ఎస్ పితో కలసి ఇసుక డిపోలలో ఇసుక అమ్మకం విధానంను పర్యవేక్షించడం జరుగుతున్నది. 10 కి మీ లోపు రూ.1200, 10-15 కి మీల పరిధిలో రూ.1400, 15-20 కి మీ ల పరిధిలో రూ.1600, 20-25 కి మీ ల పరిధిలో 1800, 25-30 కి మీ ల పరిధిలో రూ.2000 ఇలా రవాణా చార్జీలు నిర్ణయించడం జరిగింది. గరిష్ట ధర దాదాపు రూ.2,700 లకే 5 మెట్రిక్ టన్నుల ఇసుక సమకూర్చడం జరుగుతుందని, అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి రోజూ రెండు స్టాక్ పాయింట్ ల నుండి 1500 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంది. మరో 80 రోజుల వరకు అమ్మకానికి సరిపడా ఇసుక స్టాక్ పాయింట్ ల వద్ద ఉందని, సచివాలయంలో నగదు చెల్లించి రసీదు తీసుకుని ఇసుక రీచ్ ల వద్ద ఇసుక కొనుగోలు చేయవచ్చునన్నారు. విలేకర్ల సమావేశం లో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, మైన్స్ డి డి ప్రసాద్ చిత్తూరు ఆర్ డి ఓ చిన్నయ్య పాల్గొన్నారు.

## ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 లక్షల నిధులతో నూతన భవన నిర్మాణం

పనులకు శంకుస్థాపన చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) :మేడ్చల్ నియోజకవర్గం ఘట్ కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు నియోజకవర్గానికి 10కోట్లు విడుదల చేసిన దానిలో భాగంగా 50 లక్షల నిధులతో నూతన భవన నిర్మాణ పనులకు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డితో గురువారం కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిరపాలన అందుతుందన్నారు. రేవంత్ రెడ్డి హయంలో తెలంగాణలో పాఠశాలలకు ఉపాద్యాయులను నియమించి పూర్వ వైభవం తీసుకవచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్ కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్, ఎదులాబాద్ గ్రామం అధ్యక్షులు సామల అమర్, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలను కేటాయించాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 10వ డివిజన్ నాగారం, భారతి రాణి కాలనీలో పరిధిలోని ఇండ్లను కోలిపోయి ఇబ్బందులు పడుతున్నమని, అర్హులైన పేద ప్రజలను దరఖాస్తులను స్వీకరించి ఇండ్లను కేటాయించాలని జిల్లా ఎంఐఎం అధ్యక్షుడు మహ్మమద్ షాకీల్ హైమద్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఆగస్టు 17న రెవెన్యూ అధికారులు, రిజర్వు దళం చెరువు ల్యాండ్ భారతి రాణి కాలనీ, నాగారం నిజామాబాద్ నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఎలాంటి నోటీసు లేకుండానే అక్రమంగా కూల్చివేశారని పేర్కొన్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. ప్రజలకు నివాస స్థలం లేదని, ప్రజలపై కొంతమంది మహిళలు, వితంతువులు, వారికి ఎటువంటి ఆదాయ వనరులు లేవని, దయచేసి ఈ విషయాన్ని గుర్తుంచుకొని ప్రజలను అక్కడే ఇండ్లను కేటాయించాలన్నారు. బెడ్‌రూమ్‌లు కేటాయించి తక్షణమే ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు. దయచేసి ఇప్పటికే ఉన్న స్థలంలో వారి ప్రజలకు పట్టా సర్టిఫికేట్‌లను జారీ చేయాలని, లేకపోతే భూమి సర్వే నెం.249 13వ డివిజన్ రెవెన్యూ భూమిగా ఉన్న భూమిని ప్రజలకు కేటాయించాలని ఆయన కోరారు. కలెక్టర్ ను కలసిన వారిలో డిప్యూటి మేయర్ ఇద్రీస్ ఖాన్, ఎంఐఎం నాయకులు మునవార్ అలీ, కోశాధికారి మొహమ్మద్ అయాజ్ అహ్మద్, నసీర్, ఎం.ఏ అజీమ్ బాబా, షేక్ ఖలీల్ పాల్గొన్నారు.

# శివారు గ్రామాలను వేరు చేయవద్దు

**సబ్ కమిటీ ముందు ప్రతిపాదనలు పెట్టిన వజ్రేష్ యాదవ్**

**సుముఖత వ్యక్తం చేసిన మంత్రుల సబ్ కమిటీ**

**మున్సిపాలిటీలలో శివారు గ్రామాలను**

**కలపాలని కలెక్టర్ కు ఆదేశాలు**



**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో :** అవుటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న మేడ్చల్ జిల్లా పరిధిలోని గ్రామాలను వేరు చేయకుండా పాత మున్సిపాలిటీలలో కలపాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మంత్రుల సబ్ కమిటీ ముందు ప్రతిపాదన పెట్టారు. ఈ మేరకు గురువారం నాడు జీహెచ్ఎంసీలో గ్రామాల విలీనంపై మంత్రుల సబ్ కమిటీ సమావేశం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో సబ్ కమిటీ చైర్మన్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మంత్రుల సబ్ కమిటి సభ్యులు రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర బీసీ సంక్షేమం,అర్టీసీ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం. దాన కిశోర్, సంగారెడ్డి, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అంకుషాపూర్, అవుషాపూర్, మాదారం గ్రామాలను ఘటకేసర్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని, కీసర మండల పరిధిలోని బోగారం, అంకిరెడ్డిపల్లి గ్రామాలను నాగారం మున్సిపాలిటీలో విలీనం చేయాలని ప్రతిపాదన చేయగా సుముఖత వ్యక్తం చేసిన మంత్రుల సబ్ కమిటీ ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను వజ్రేష్ యాదవ్ ప్రతిపాదించిన గ్రామాలను ఆయన సూచించిన విధంగా అయా మున్సిపాలిటీలలో విలీనం అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించారు.

## వృద్ధాశ్రమంలోపద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో. జనసేన పార్టీ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం రాత్రి దేవరపల్లిలో స్థానిక. జై కిసాన్ వృధాశ్రమం లో జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కటింగ్ చేశారు అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ దేవరపల్లి మండలం ఉపాధ్యక్షులు చప్పటి శివ నాగ ప్రసాద్, మాధవరపు వెంకటేశ్వరరావు ,అంజి ,రంగనాథ్ ,తాతబ్బాయి , గంటా సురేష్ , పసుపులేటి కిరణ్ , మాధవరపు మనోజ్ ,గంటా మహేష్ , రాజు , సతీష్ , మాదాల సుందర్ సింగ్ , పసుపులేటి సాయి , దుర్గా ప్రసాద్ తదితర జనసైనికులు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు వీరికి వృద్ధాశ్రమం నిర్వాహకులు. దయ్యాల భీమరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.




# ఘనంగా షోయాబుల్లాఖాన్ వర్ధంతి

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టౌన్ ఎంహెచ్పిఎస్ ముస్లిం హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో సోయాబుల్లాఖాన్ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం హెచ్పి ఎస్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ షేక్ దస్తగిరి మాట్లాడుతూ షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేశారు. తల్లి లాయహున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడినారు. షోయబ్ భార్య అజ్మలున్నిసా బేగం. వీరికి ఇద్దరు కుమార్తెలు. షోయబ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బిఎ, జర్నలిజం డిగ్రీ చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా పాసయ్యాడు. తన కుమారునిలో మహాత్ముని పోలికలున్నాయని షోయబుల్లా తండ్రి మురిసిపోయేవాడు. ఈ కారణం చేతనే షోయబ్ ను అతను 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీలాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. ప్రోగ్రెసివ్ మూవ్మెంట్ లో పాల్గొన్నాడు, విశాలభావాలు కలవాడు.ఇమ్రోజ్ పత్రిక ద్వారా నిరంకుశ నిజాం పాలనను వ్యతిరేకంగా రాసినందుకు, నిజాం వ్యతిరేక ప్రజాపోరాటాలను బలపర్చినందుకు మత దురహంకారులు 1948, ఆగష్టు 22 న రజాకార్లు పత్రికా కార్యాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో అతిక్రూరంగా కాల్చిచంపారు. ఏ చేతులతోనైతే నిజమును వ్యతిరేకించాడో ఆ చెయ్యి, అంటే షోయబ్ కుడి చెయ్యి నీ నరికి వేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివరాత్రి శ్రీనివాస్, బి డి ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్, మహమ్మద్ యాకూబ్, కనకరాజు, రవి, సుధాకర్, స్వామి, రాజోలు, తదితరులు పాల్గొన్నారు.




## చిరు వ్యాపార బాధితులను పరామర్శించిన కొండా మురళి

**వరంగల్ జిల్లా**పోచమ్ మైదాన్ లో ఇటీవల తొలగించిన డబ్బాల బాధితులను కొండా మురళి పరామర్శించారు. అయన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పై కౌంటర్ వేసారు. బీసీ నాయకుడివి అయి.. పేద బీసీ ప్రజలకు అన్యాయం చేస్తావా. నేను యునానిమస్ గా గెలిచి, పార్టీ మారడంతో రాజీనామా చేసినా. నువ్వు పార్టీ పరంగా గెలిచి పార్టీ మారావు.. దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలువని అన్నారు. ఇలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తారని అన్నారు. ఇక్కడ కొండ మురళి హవ నడుస్తుంది. మీరు ఇక్కడే ఉండండి.. ఎవరు అడ్డు వచ్చినా చూసుకుంటానని హామీ ఇచ్చారు. తొలగించింది మా ప్రభుత్వం అయినా.. తమకు ప్రజలే ముఖ్యమనీ అన్నారు. కొండా దంపతులు ఉన్నంతవరకు ఎవరికి అన్యాయం జరగనివ్వమని అన్నారు. ప్రభుత్వం చేసిన నష్టానికి 11మంది బాధితులకు అండగా మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు కొండమురళి.

## హరీష్ రావు టెంపుల్ రన్

**నల్గొండ, ఆగస్టు 22,** రైతు రుణమాఫీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టేసి అన్నదాతల్ని దగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రి చేసిన పాపానికి తెలంగాణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసేలా ఆలయాలకు వెళ్లి దేవుళ్లకు పూజలు చేస్తానని ఇటీవల హరీష్ రావు ప్రకటించారు. ఇందులో భాగంగా హరీష్ రావు ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టనున్నారని తెలుస్తోంది. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని హరీష్ రావు ఆలయాల యాత్ర మొదలు పెట్టారు.యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టు పెట్టినా, ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేయలేకపోయారు సీఎం రేవంత్ రెడ్డి. దేవుడి మీద ఒట్టు పెట్టినా రైతులకు రుణమాఫీపై మాట తప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి గురువారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని పూజలు చేయబోతున్నాం. దేవుడా ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని స్వామి వారిని వేడుకుంటాం. ముఖ్యమంత్రి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా ప్రజలను రక్షించాలని నరసింహ స్వామిని ప్రార్థిస్తాం.రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మాటలు ఇలా ఉన్నాయి. గత డిసెంబర్ నెలలో 49వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని చెప్పారు. కొన్నిరోజులు కడుపు కట్టుకుంటే చాలు ఏడాదిలో 40వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో చెప్పారు. తరువాత తెలంగాణ కేబినెట్ భేటీలో నిర్ణయించిన 31వేల కోట్లు రుణాలు మాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. ఇటీవల పూర్తి స్థాయి బడ్జెట్ కేటాయింపుల్లో ఆ మొత్తాన్ని రూ.26 వేల కోట్లకు కుదించారు. రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేశామని ఆగస్టు 15 నాడు చెప్పారు. ఓవైపు రుణమాఫీ పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి చెబుతుంటే, మరోవైపు రుణమాఫీ కాలేదని మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చెబుతున్నారు.17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు. రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఇందులో సీఎం మాట నిజమా, మంత్రుల మాట నిజమా.. అసలు రుణమాఫీ అయిందో కాలేదో అర్థంకాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రుణమాఫీపై అసలు విషయం తెలియక వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చుట్టూ రైతులు చెప్పులరిగేలా తిరుగుతున్నారని' హరీష్ రావు మండిపడ్డారు.

## ఆదాని కుంభ కోణం పై ఈడి విచారణ చేయాలని ఈడికి వినతి పత్రం..

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్** అదానీ కుంభకోణంపై ఈడీ విచారణ చేయాలని ఈడీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, సల్మాన్ ఖుర్షీద్, మంత్రుల పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.